17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
18 గురువారం, జులై 2024 పేజీలు: 08

# రామాపురం క్షేత్రంలో వైభవంగా తొలి ఏకాదశి వేడుకలు

## భక్తులకు ఉత్తర ద్వార దర్శనం



కమలాపురం మేజర్‌న్యూస్ : మండలం పరిధిలోని శ్రీ రామాపురం పుణ్యక్షేత్రంలో తొలి ఏకాదశి వేడుకలు వైభవంగా నిర్వహించారు, శ్రీ రామాపురం మహా పుణ్యక్షేత్రంలోని శ్రీ మహాలక్ష్మి మోక్ష నారాయణ స్వామి, శ్రీవల్లి దేవసేన సమేత షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వెలసిన ఆలయంలో భక్తులు బుధవారం ఉత్తర ద్వారం ద్వారా దర్శనం చేసుకున్నారు, శ్రీ మహావిష్ణువు ఈ భువిలో మొక్షావతారంగా, వెలిసిన ఏకైక ఆలయం ఇదే కావడం విశేషం హరిహరాదులు శ్రీ మహాలక్ష్మి మోక్షనారాయణ స్వామి శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి నిత్య కళ్యాణం నిర్వహించడం ఈ ఆలయంలో ప్రధాన విశేషం, 4లో

# మూలనపడ్డ ప్రాణవాయువు ప్లాంట్

**కోటి 15 లక్షల ప్రభుత్వ ధనం వృధా - ఆక్సిజన్ లేక రోగులు కష్టాలు**

**సర్జికల్ వార్డులో డయాలసిస్ వార్డ్ ఏర్పాటు - నిరుపయోగంగా బయోమెడికల్ వేస్టేజ్ రూములు**



రాయచోటి మేజర్‌న్యూస్: సమస్త జీవకోటికి ప్రాణవాయువు లాంటిది ఆక్సిజన్. ఆక్సిజన్ లేకపోతే జీవరాసులే లేవు. ప్రమాదాల్లో గాయపడిన వారికి, వివిధ రకాల రోగులకు అనుపత్రులలో కృత్రిమంగా ఆక్సిజన్ సరఫరా చేస్తుంటారు. 2021వ సంవత్సరంలో గత వైసిపి ప్రభుత్వం రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో కోటి 15 లక్షలతో ఆక్సిజన్ ఉత్పత్తి, సరఫరా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాన్ని అప్పట్లో అప్పటి ఎంపి మిథున్ రెడ్డి, అప్పటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి ప్రారంభిం చారు. ఈ కేంద్రం నుంచి అన్ని వార్డులకు పైపు లైను ద్వారా ఆక్సిజన్ ను సరఫరా చేసే విధంగా ఏర్పాటు చేశారు. ప్రారంభించిన మూడు నెలలు మాత్రమే ఆసుపత్రిలో రోగులకు ఆక్సిజన్ సరఫరా చేశారు. తర్వాత అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆ ఆక్సిజన్ ఉత్పత్తి కేంద్రం మూలన పడింది. దీంతో ప్రభుత్వ ధనం కోటి 15 లక్షలు వృధా అయిందని చెప్పవచ్చును. ఈ కేంద్రం ఎందుకు మూలన పడిందని విచారిస్తే ఆ కేంద్రాన్ని ఆపరేట్ చేసే వ్యక్తులు లేకపోవడంతో ఈ దుస్థితి వచ్చింది. ప్రభుత్వం కోట్లు ఖర్చు చేసి ఆక్సిజన్ ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు చేస్తే రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలోని సూపరింటెంటెంట్ అశ్రద్ధ వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని పలువురు వాపోతున్నారు. ప్రస్తుతం ఆక్సీజన్ ను భయట వ్యక్తుల నుంచి కొనుగోలు చేసి ఆసుపత్రిలోని రోగులకు ఆక్సిజన్ ను సరఫరా చేస్తున్నారు. కొనుగోలుకు అయ్యే డబ్బులు ఆపరేట్ చేసే వ్యక్తులకు ఇస్తే మన ఆసుపత్రిలోనే ఆక్సిజన్ ను ఉత్పత్తి చేసి రోగులకు అవసరమైనంత ఆక్సిజన్ అందించవచ్చని పలువురు అంటున్నారు. ఈ దిశగా కొత్తగా అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం అయినా, రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి స్పందించి ఆక్సిజన్ ఉత్పత్తి కేంద్రాన్ని పునరుద్ధరించి రోగులకు ప్రాణవాయువు అందించాలని రోగులు విజ్ఞప్తి చేస్తున్నారు.

**కొత్త ఆసుపత్రి భవనాల్లో ఆక్సిజన్ సరఫరా నిల్ :**

రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిని 50 పడకల నుంచి 100 పడకల ఆసుపత్రిగా 2019లో అప్ గ్రేడ్ చేసి 23 కోట్లతో కొత్త భవనాలను నిర్మించి అప్పటి వైసిపి నాయకులు ప్రారంభించారు. ఈ కొత్త భవనాల్లో సౌకర్యాలు అంతంత మాత్రమేనని చెప్పవచ్చును. ఆక్సిజన్ సరఫరా చేసే పైపు లైను పాత భవనాలలో ఏర్పాటు చేసి కొత్త భవనాల్లో ఏర్పాటు చేయలేదు. దీనివల్ల కొత్త భవనాల్లోని రోగులకు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ 4లో

# అన్నమయ్య జిల్లాలో రహదారి ప్రాజెక్టుల పూర్తికి సహకరించండి

## కేంద్రమంత్రి నితిన్ గడ్కరికి రాష్ట్ర మంత్రి మండిపల్లి వినతి



మదనపల్లె, మేజర్ న్యూస్ : మౌలిక రంగ అభివృద్ధికి సహకరించాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరికి ఆంధ్ర రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విన్నవించారు.అన్నమయ్య జిల్లా రహదారి ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తి చేసి జిల్లా అభివృద్ధికి చక్కటి బాటలు వేయాలని రాష్ట్ర రవాణా,యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బుధవారం మదనపల్లికి వచ్చిన కేంద్ర రోడ్డు రవాణా,హైవేల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి విజ్ఞప్తి చేశారు. బుధవారం కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి మదనపల్లిలో ఘన స్వాగతం పలికి వినతి పత్రా న్ని కేంద్ర మంత్రికి సమర్పించారు.రాజంపేట - రాయ చోటి - రాయచోటి - కదిరి రహదారి - రాష్ట్ర రహదారి నుండి జాతీయ రహదారి వరకు 135 కి.మీ. అప్ గ్రేడ్ షన్ పెంచాలని కోరారు.అలాగే రాజంపేట - రాయచోటి - కదిరి రహదారి చాల ముఖ్యమైన స్టేట్ హైవే.ఈ రహదారి మూడు జాతీయ రహదారులతో అనుసంధానం అవుతుందని, రాజంపేట వద్ద ఎన్ హెచ్ -716 (రేణిగుంట - కడప రోడ్డు) రాయచోటి వద్ద ఎన్ హెచ్ -40(కర్నూలు - చిత్తూరు - రాణిపేట రోడ్) కదిరి వద్ద ఎన్ హెచ్ -42 (ఉరవకొండ - అనంతపురం - కదిరి - మదనపల్లి - కృష్ణ గిరి రోడ్డు)ఎన్ హెచ్ - 40కి సంబంధించి కడప - రాయచోటి రోడ్ నుండి 2 లైన్లు చదును చేయబడిన వైపు నుండి 4 లైన్ల వరకు విస్తరించడం,సిఆర్ఎఫ్ పథకం కింద 72.180 కిలోమీటర్ల 6 రోడ్ల విస్తరణ కు సహకరించాలన్నారు. అంచనా వ్యయం రూ.109.70 కోట్లు అవుతుంది తెలిపారు.ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది.ఈ కార్యక్రమంలో మంత్రితోపాటు ఎమ్మెల్యే షాజహాన్ బాషా,ఆయన తనయుడు జునైద్ అక్బరీ, నాదెండ్ల విద్యాసాగర్, నాగూర్ వలి, షంషీర్, పి.సురేంద్ర యాదవ్,టీడిపి కౌన్సిలర్ తులసి రామకృష్ణ, బండి ఆనంద్, నక్కలదిన్నె శ్రీనివాసులు నాయక్,బీదం గురునాథ్ యాదవ్, జీవి నాయుడు, బిజెపి, టిడిపి, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలను ఉపేక్షించం

## ఎస్పీ హర్షవర్ధన్ రాజు



కడప క్రైమ్ మేజర్‌న్యూస్: చట్ట వ్యతిరేక కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించమని ఎస్పీ హర్షవర్ధన్ రాజు వెల్లడించారు. జిల్లా ఎస్పీగా బుధవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు దేవుని కడప వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదన్నారు. ప్రజలు శాంతియుత వాతావరణానికి అలవాటు పడాలన్నదే పోలీస్ యంత్రాంగం ధ్యేయమన్నారు. జిల్లావ్యాప్తంగా ఎర్రచందనం అక్రమ రవాణా, జూదం, మట్కా, ఇసుక అక్రమ రవాణా, మద్యం బెల్ట్ షాపుల నిర్వహణ వంటి అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. వీటిని పూర్తిగా నిర్మూలించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. అలాగే జిల్లా 4లో

## అన్నమయ్య జిల్లా నూతన ఎస్పీగా

# విద్యాసాగర్ నాయుడు



రాయచోటి టౌన్, మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా నూతన ఎస్పీగా విద్యాసాగర్ నాయుడు బుధవారం నాడు బాధ్యతలు చేపట్టారు. ఎస్పీ కార్యాలయంలో సతీ సమేతంగా పూజలు నిర్వహించి బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టడం చాలా ఆనందంగా ఉందన్నారు. గతంలో చిత్తూరు జిల్లాలో తిరుపతి అర్బన్ పరిధిలో సెబ్ జాయింట్ డైరెక్టర్‌గా విధులు నిర్వర్తించినట్లు అయన తెలిపారు. అదేవిధంగా జీవనోపాధి కోసం వలసలకు వెళ్లి ఇబ్బందుల పడే వారికి పోలీసు నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. చిన్న చిన్న తప్పిదాల వల్లే రోడ్డు ప్రమాదాల బారినపడి ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష సమా వేశాలు నిర్వహించి రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఎర్రచందనం అక్రమ రవాణా జరగకుండా చెక్ పోస్ట్ తనిఖీలు తోపాటు కావాల్సిన అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# మనోగత భావాలకు అక్షరరూపమే 'మానసవీణ'

## మాజీ ఎమ్మెల్సీ చదిపిరాళ్ళ నారాయణ రెడ్డి



కడప కల్చరల్ మేజర్ న్యూస్: జియల్ లావణ్య భావుకత కలిగిన రచయిత్రి అని, ఆమె మనోగత భావాలకు అక్షరరూపమే 'మానసవీణ' కవితా సంపుటి అని పూర్వ శాసనమండలి సభ్యులు, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ (జమ్మలమడుగు) చదిపిరాళ్ళ నారాయణ రెడ్డి పేర్కొన్నారు. జి.యల్.లావణ్య రచించిన 'మానసవీణ' (కవితా సంపుటి) పుస్తకావిష్కరణ సభను బుధవారం సాయంత్రం సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో కుటుంబ సభ్యులు, ఆత్మీయులు కలసి నిర్వహించారు. కార్యక్రమ ప్రారం భంలో ముఖ్యఅతిథి, వేదికపై ఉన్న ఇతర అతిథులతో కలసి పుస్తకా విష్కరణ చేశారు. అనంతరం పుస్తక ఆవిష్కర్త ముఖ్య అతిథి చదిపిరాళ్ళ నారాయణ రెడ్డి మాట్లాడుతూ జి.యల్. లావణ్య వృత్తిరీత్యా న్యాయవాది అయినప్పటికీ కవితా రచనకు శ్రీకారం చుట్టి మంచి కవితలను రచించడం అభినందనీయమన్నారు. సభాధ్యక్షులు, ప్రముఖ వైద్యులు డా పుత్తా బాలిరెడ్డి మాట్లాడుతూ కవయిత్రి లావణ్య తన జీవితంలో ఏర్పడిన ఆయా పరిస్థితుల్లో ఏ ఏ భావోద్వే గాలకు లేన్నెందో అప్పటికప్పుడు వాటన్నింటినీ అక్షరీకరించి, నేడు కవితా సంపుటికి వెలువరించడం ముదావహన్నారు. ఆత్మీయ అతిథి, సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య టి.రామప్రసాద రెడ్డి మాట్లాడుతూ రచయిత్రి లావణ్య స్త్రీల అంతరంగాన్ని చక్కగా ఆవిష్కరించారని, మగవారు తప్పక చదవాలని, తద్వారా స్త్రీల అంతరంగం కొంత్కెనా వారికి అవగాహనకు వస్తుందన్నారు. ఆమె కవితల్లో భావకవిత్వపు పోకడలు ఉన్నాయని, ప్రకృతిని పలుచోట్ల కవిత్వీకరించిందన్నారు. రచయిత్రి జి.యల్.లావణ్య తన స్పందనను తెలియ జేస్తూ 'మానసవీణ' కవితా సంపు టిలోని పదాలు, వాక్యాలు తనలోని భావాలకు, ఆలోచనలకు, అప్పుడప్పుడు కలిగిన హృదయ స్పందనకు ప్రతిబింబాలన్నారు. ఈ కవితలు కేవలం తన అనుభూ తులని, తన చుట్టూ చూసిన సమస్యలు, వాటిని గురించి తన మనసులో తలెత్తిన ఆలోచ నలకు అక్షరాకృతి అని తెలిపారు. కార్యక్రమంలో రచయిత్రి భర్త సాయి వంశీకృష్ణ, సంజీవరెడ్డి, పుత్తా పుల్లారెడ్డి, డా భూతపురి గోపాల కృష్ణశాస్త్రి, డా సులోచనాదేవి, డా పాలెం వేణుగోపాల్, కె.కుమా రస్వామి, కొత్తపల్లి రామాంజనేయులు, శ్యామసుందర్ రెడ్డి, భూపతి రాయల్ రచయిత్రి బంధువులు, మిత్రులు, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు

# ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు



మదనపల్లె,మేజర్ న్యూస్ : పట్టణంలోని ఒకటవ వార్డులో అమ్మచెరువు మిట్ట పరిసరాల్లో ఎమ్మెల్యే షాజహాన్ భాషా ఆదేశాల మేరకు పారిశుద్ధ్య పనులు నిర్వహించి, సీజనల్ వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పిం చడం జరిగిందని టిడిపి వార్డు ఇంఛార్జ్ మల్లికార్జుననాయుడు తెలిపారు. మంగళ వారం స్థానిక రహదారిపైన వున్న చెత్తదిబ్బలను మునిసిపల్ పారిశుధ్య సిబ్బంది ద్వారా శుభ్రం చేయించి ఆరోగ్యకరమైన వాతావరణం నెల కొల్పే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రజారోగ్యానికి పెద్ద పీట వేస్తూ సీజనల్ వ్యాధులకు ప్రజలు దూరంగా ఉండాలంటే ఎలాంటి జాగ్రత్తలు పాటించాలో అవగాహన కల్పించారు. తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవడం ద్వారా అందరూ ఆరోగ్యంగా ఉంటారన్నారు. వర్షాకాలంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

వేంపల్లె మేజర్ న్యూస్: స్థానిక శ్రీరామనగర్ ఫీడర్ మరమ్మతుల కారణంగా నేడు గురువారం ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు విద్యుత్ శాఖ జేఈ శివదినేష్ కుమార్ వెల్లడించారు. ఫీడర్ పరిధిలోని ఎన్టీఆర్ సర్కిల్, రాజీవ్ నగర్ కాలనీ, ఎస్ఎన్ఆర్ కళ్యాణ మండపం, అగ్నిమాపక కేంద్రం, ఏపి గురుకుల ఉర్దూ పాఠశాల ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. ఈ విషయాన్ని విద్యుత్ వినియోగదారులు గమనించి సిబ్బందికి సహకరించాలని కోరారు.

# శ్రీ వరద రాజుల స్వామి దేవాలయంలో చాతుర్మాస దీక్షలు



లింగాల మేజర్ న్యూస్ : లింగాల మండలంలోని వెల్లిదండ్ల గ్రామ సమీ పాన ఉన్న శ్రీ వరదరాజుల స్వామి ఆలయంలో బుధవారం స్వామి వారి సన్నిధిలో తొలి ఏకాదశి సందర్భంగా ప్రతి రోజు యజ్ఞం జరుపుకుంటూ చాతుర్మాస దీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భముగా భాగవతము, భారతము, రామాయణము, జెమినీ భారతము, ఇవన్నీ కలిపి చదువుతూ నవంబర్ 15వ తేదీ కార్తీక మాసం శుద్ధ పౌర్ణమితో దీక్షలు ముగిస్తాయని పండితులు అన్నారు. ఇలా చదివించడం వల్లవర్షాలు బాగా పుడతాయని, పంటలు బాగా పొండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఈ కార్యక్రమంలో పలు గ్రామాల నుండి పేద పండితులు పాల్గొన్నారు.

# యువకుడికి తీవ్ర గాయాలు



నిమ్మనపల్లె మేజర్ న్యూస్: కారు ఢీకొని ఓ యువకుడు తీవ్రంగా గాయపడినట్లు నిమ్మనపల్లె ఎస్ఐ లోకేశ్ తెలిపారు. మండలంలోని గుండ్ల బురుజుకు చెందిన పృథ్వీ (20) ఎర్రాతివారిపల్లెకు సొంత పనిపై బైకుపై బయల్దేరాడు. ఎర్రాతివారిపల్లె మలుపు వద్ద ఎదురుగా వస్తున్న కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ యువకుడిని సర్పంచి మధు గమనించి 108లో మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు.

# ప్రజల సమస్యలకు పరిష్కారాన్ని కృషి



బ్రహ్మంగారి మఠం మేజర్ న్యూస్ సోమిరెడ్డి పల్లె గ్రామ పంచాయతీలోని గవర్నమెంట్ హాస్పిటల్ వద్ద నిరంతరం మురికి నీరు రోడ్డు పైకి చేరి అటు ఇటు తిరిగే గ్రామ ప్రజలకు ఇబ్బందికరంగా ఉందని టిడిపి నాయకులు సాంబశివారెడ్డి, పూజ శివ, సిపిఎం నాయకులు గండి సునీల్ కుమార్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు సాంబశివరెడ్డి, పూజ శివా మాట్లాడుతూ ఏండ్ల తరబడి మురికి నీరు రోడ్డుపైకి వస్తుందని గవర్నమెంట్ హాస్పిటల్ కు అనారోగ్యంతో హాస్పిటల్‌కు వచ్చేవారు కూడా ఆ మురికి నీరు ను దాటుకొని రావాల్సిన పరిస్థితి వస్తుందని గత ప్రభుత్వ అధికారుల దృష్టికి ఆ గ్రామ ప్రజలు తీసుకువచ్చినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటని, మఠం చుట్టుపక్కల గ్రామాలలో అనేక సమస్యలను కూడా పట్టించుకోలేదని వారు అన్నారు. కొద్ది రోజుల్లో కాలువల్లో ఉండే మురికి నీటిని, రోడ్డుపైకి వచ్చే నీటిని తొలగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు సురేష్, ఎస్.ఎఫ్.ఐ నాయకులు రాజశేఖర్, ఓబులేష్, గ్రామ ప్రజలు దానం, యేసయ్య, రమణ, అజయ్, భాస్కర్ పాల్గొన్నారు.

# ఘనంగా తొలి ఏకాదశి పండగ



బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారి మఠంలోని జగద్గురు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ సన్నిధిలో తొలి ఏకా దశి వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు ఆలయ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ దేవస్థానం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి తెలిపారు. ఆలయ ప్రాంగణంలో భజన మండలి ఆధ్వర్యంలో ఏకభజన ఏక నామంతో భజన నిర్వహించారు. బుధవారం ఉదయం ఏడు గంటలకు ప్రారంభమై గురువారం ఉదయం వరకు ఈ భజన కార్యక్రమం ఉంటుందని వారు తెలిపారు. అల్పాహారం ఏర్పాటు చేశారు. వచ్చిన భక్తులకు ప్రత్యేక పూజలు ప్రత్యేక ఏర్పాట్లను నిర్వహించారు.

# మొహరం వేడుకల్లో ఎమ్మెల్యే



పుల్లంపేట, మేజర్ న్యూస్ పుల్లంపేట మండలం టి.కమ్మపల్లి పంచాయతీలోని టి.బలిజపల్లి, గ్రామస్తులు మోడెం ఈశ్వరయ్య, కృష్ణం పల్లి గ్రామస్తులు ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పాల్గొని మొహరం సంబరాలు గురించి తెలుసుకుని, సంతోషిస్తూ గ్రామ ప్రజలు ఏదైనా సమస్యలు ఉంటే మా దృష్టికి రైల్వే కోడూరు తెలుగు దేశం పార్టీ ఇన్చార్జి ముక్కా రూపనంద రెడ్డికి, తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు, మోడెం ఈశ్వరయ్య, పోలు ప్రేమ కుమార్, నర్సాపురం శివాజీ జనసేన నాయకులు పసుపులేటి వెంకట రమణ, కొండేటి చంగయ్య, కుప్పాల మల్లికార్జున, కంబాల సురేష్, చంద్ర మోహన్, యనమల సుబ్బయ్య తెలుగు దేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాళ్లపాకలో ప్రారంభమైన వార్షిక బ్రహ్మోత్సవాలు



రాజంపేట, మేజర్ న్యూస్ పద కవితా పితామహులు తాళ్లపాక అన్నమయ్య స్వయంగా అర్చించి, సేవించిన శ్రీశ్రీశ్రీ చెన్నకేశవ స్వామి, శ్రీశ్రీ శ్రీ సిద్దేశ్వర స్వామి వార్ల వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం ఉదయం ధ్వజారోహణంతో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సిద్దేశ్వర స్వామి, చెన్నకేశవ స్వామి వారి దేవాలయాల్లో వేరువేరుగా ధ్వజారోహణ కార్య క్రమాన్ని వేద పండితులు నిర్వహించారు. సాయంత్రం సిద్దేశ్వర స్వామి హంస వాహనంపై, చెన్నకేశవ స్వామి శేష వాహనంపై విహరిస్తూ భక్తులకు కనువిందు చేశారు. ఈ సందర్భంగా ఆర్ శ్యామ్ కుమార్ బృందం ఊంజల్ సంగీతం, లీలావతి, లక్ష్మీదేవి గంగావతి బృందాలు తమ కోలాటాలతో భక్తులను అలరించారు. సంగీతం ఈ కార్యక్రమంలో తాళ్లపాక సమూహ దేవాలయాల పర్యవేక్షణాధికారి వై. హనుమంతయ్య, ఇన్స్పెక్టర్ బాలాజీ, గురుస్వామి యాదవ్, వినోద్‌కుమార్, తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్తు జిల్లా ప్రోగ్రామ్ అసిస్టెంట్ గోపిబాబు, ఆర్ స్వామి నాయక్, ధర్మా చార్యులు గంగనపల్లి వెంకటరమణ, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేశారు.

# అంగవైకల్య నివారణకు సహకరించండి



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ చర్మంపై స్పర్శ లేని మచ్చలు, మందమైన మరిసే జిడ్డు గల చర్మం, చెవుల పై, వీపు పై ఎద పై నొప్పి లేని బోడిపేలు, చేతి నుండి వస్తువులు జారిపోవడం కాళ్లకు చెప్పులు జారిపోవడం లాంటి లక్షణాలు ఉంటే ఈ నెల 18 తేది నుండి ఆగష్టు రెండో తేది వరకు జరిగే కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమంలో ఆశా ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటి సర్వే ద్వారా గుర్తించాలని బుధవారం కామనూరు పీ హె చ్ సీ లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఆశ ఆరోగ్య కార్యకర్తలకు సర్వేకు కావాల్సిన మెటీరియల్ ను పంపిణీ చేసిన సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రజలు కూడాపై లక్షణాలు ఉంటే ఆరోగ్య సిబ్బందికి తెలిపి వైద్యధికారుల ద్వారా నిర్ధారణ చేసుకోవచ్చని తెలపారు. కుష్టు వ్యాధి రహిత సమాజంగా తీర్చి దిద్దుకోవాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చే యం.డి.టి మందుల ద్వారా వ్యాధిని నయం చేసుకోవచ్చని తెలిపారు. అనంతరం గోపవరం యానాది కాలనీ లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లెప్రసీ నోడల్ పర్సన్ బి ఏ వర ప్రసాద్ ఫార్మాసిస్ట్ శ్రీధర్ స్టాఫ్ నర్స్ లక్ష్మణ స్వామి హెల్త్ అసిస్టెంట్ లక్ష్మి నారాయణ చంద్రశేఖర్ అరుంధతి ఆశ కార్యకర్తలు ప్రభావతి రామక్క జ్యోస్నా ప్రసన్న సాలమ్మ ఆశ ఆరోగ్య కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# దొంగ సర్టిఫికెట్లకు సహకరించిన వారిని సస్పెండ్ చేయాలి : సిపిఎం



కలసపాడు మేజర్ న్యూస్ : కలసపాడు మండలంలో వైసిపి ప్రభుత్వంలో విపరీతంగా పెరిగిపోయిన, వికలాంగ (ఆర్థోపెడిక్) చెవిటి పెన్షన్ల కారణంగా చాలామంది సదరంలో దొంగ సర్టిఫికెట్లు ఇతర జిల్లాల నుంచి 20వేల నుండి 30 వేల వరకు డబ్బులు పోసి సర్టిఫికెట్లు తెచ్చుకొని, ప్రభుత్వ సొమ్మును అక్రమంగా, అన్యాయంగా, కొల్లగొట్టుకొని వారి అవసరాలు తీర్చుకుంటున్నారు. ఇలాంటి వారిపై సంబంధిత ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని దొంగ సర్టిఫికెట్లు జారీ చేసిన వారిని, అందుకు సహకరించిన అధికారులను విచారణకు ఆదేశించి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని, వెంటనే సస్పెండ్ చేయాలని సిపిఎం మండల నాయకులు సగిలి, గురయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకుడు గుడిమే సుదర్శన్ అన్నారు.

# కురబలకోట పశు వైద్యశాలలో కొరవడిన వైద్యం

కురబలకోట, మేజర్ న్యూస్ కురబలకోట పశు వైద్యశాలలో పశు వైద్యం గురించి పట్టించుకునే వారు లేకుండా పోయారు. పశువులకు, జీవాలకు జబ్బు చేస్తే ఎవరికీ చెప్పాలో తెలియదు. ఎవరికి ఫోన్ చేసినా పట్టించుకోరు. దీంతో ప్రజలు ప్రైవేట్ సిబ్బంది వేలకు వేలు వెచ్చించి వైద్యం చేయించుకోవాల్సి వస్తుంది. పసువు ఎదకు వస్తే ఉన్న సిబ్బందికి ఫోన్ చేస్తే వారినే బెదిరించే స్థాయికి చేరారంటే పశు వైద్య సిబ్బంది ఎంత స్థాయికి ఎదిగి పోయారో అర్థం అవుతుంది. అంగళ్లలోని ఒ మ్మెడికల్ షాప్ తప్ప వారు ఉండే అడ్రస్ కూడా తెలియదు. ఫోన్లు లిఫ్ట్ చేయరు. అసలు ఆ మెడికల్ స్టోర్ వీరికి ఉన్న సంబంధం అసలు మతలబు ఏమిటో తెలియాల్సి ఉంది.పశు వైద్యశాలలో ప్రభుత్వం సరఫరా చేసే మందులు లేవా. ఉంటే ఏమవు తున్నాయి. ఏ జబ్బుకు వైద్యం కావాలన్నా అదే షాపులో మందులు కొనుక్కో మని చెప్పడం ఏమిటి. సిబ్బంది మందులు అక్కడే ఏమైనా చేస్తున్నారా.. అదే అనుమానాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.. సిబ్బంది నాయకుల్లా వ్యవహరిస్తూ ప్రజలకు న్యాయం చేయడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఇకనైనా పై అధికారులు చొరవ చూపి ప్రజలకు అందుబాటులో ఉండాలని పలువురు కోరుతున్నారు.

# మీడియా ప్రతినిధులను అసభ్యంగా మాట్లాడటం సిగ్గుచేటు

## ఫార్వర్డ్ బ్లాక్ మహిళ నాయకురాలు కోటపాటి సుబ్బమ్మ



కడప సిటి మేజర్ న్యూస్ : వైసీపీ సీనియర్ నాయకులు రాజ్యసభ సభ్యుడు విజయసా యిరెడ్డి మీడియా సమావేశంలో, మీడియా ప్రతినిధులను అసభ్య పదజాలాలతో నోటికి వచ్చినట్లు తిట్టడం హేయమైన చర్య అని ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు కోటపాటి సుబ్బమ్మ ఖండించారు. బుధవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ పెద్దల సభలో సభ్యునిగా ఉంటూ నోటికి ఏది వస్తే అది మాట్లాడడం సిగ్గుచేటన్నారు. ప్రభు త్వానికి ప్రజలకు వారధిగా పని చేసే మీడియాను దూషిస్తే వారికి పుట్ట గతులు ఉండవని ఆమె హెచ్చరించారు. విజయసాయిరెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని, లేకుంటే మీడియా ప్రతినిధులు చేసే పోరాటానికి ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఏపి కమిటీ మద్దతు ఉంటుందని తెలిపారు

# మాచనూరు చంద్రారెడ్డి మృతి

## పెద్దదిక్కున కోల్పోయిన వైఎస్ ఆర్సీపీ

పెండ్లిమర్రి మండలంలోని మాచనూరు పంచాయితీలో గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ హయాం నుండి, ప్రస్తుత వైఎస్ ఆర్సీపీలో పెద్దాయనగా పిలుచుకునే మాచనూరు చంద్రరెడ్డిగత రాత్రి శివైక్యం చెందటంతో ఓ రకంగా పార్టీ పెద్ద దిక్కును కోల్పోవడం తీరని లోటుగా భావించవచ్చు.. తొలి ఏకాదశి నాడే ఆయన పరమ పదించడం శివైక్యం పొందినట్లుగా భావించవచ్చు. మాచనూరు పంచాయితీలో1972 నుండి కడప సమితి వైస్ ప్రెసిడెంటుగా, 1973లో మాచనూరు సర్పంచుగా ఏకగ్రీవమయ్యారు. అలాగే గ్రంధాలయ బోర్డు డైరెక్టర్ గా పనిచేయడం, ఇప్పటివరకు తన అనుచరులనే సర్పంచులుగా గెలిపించుకుంటూ, ప్రస్తుతం ఆయన కోడలు వరలక్ష్మి మండల ప్రెసిడెంటుగా, ఆయన వైఎస్ ఆర్సీపీ మండల కన్వీనర్గా ఉండటం గమనార్హం. అనారోగ్య కారణాలతో కొద్దిరోజులుగా హైదరాబాదు హాస్పిటల్లో చికిత్స పొందుతూ గత రాత్రి 8 గంటలకి ఆయన మృతి చెందారు. ఉదయం 6 గంటల ప్రాంతంలో స్వగ్రామమైన మాచనూరుకు ఆయన భౌతికకాయాన్ని తీసుకు వచ్చారు. ప్రతి చిన్న విషయానికి మా పెద్దాయన వున్నాడు అంటూ ధైర్యంగా వుండే ప్రజలు ఆయన మరణంతో ఒక్కసారిగా మనో ధైర్యాన్ని కోల్పోయారు. విషయం తెలిసిన వెంటనే వివిధ ప్రాంతాల నుండి వచ్చిన నాయకులూ పర్తిలకతీతంగా ఆయన పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. ఆయనకు నివాళుర్పించిన వారిలో మాజీ డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా, కమలాపురం మాజీ మ్మెల్యే రవీంద్రనాద్ రెడ్డి, ఆర్టీసీ మాజీ చైర్మన్ దుగ్గాయపల్లి మల్లిఖార్జునరెడ్డి జడ్పీవైస్ చైర్మన్ బాల్లయ్య పాతసంగటిపల్లి నాగమలారెడ్డి, పెండ్లిమర్రి రఘునాథ రెడ్డి, మాజీ సింగిల్ విండో అధక్షుడు నాగేంద్ర రెడ్డి, తెలుగుదేశం పార్టీ అధక్షుడు సంగతి గంగిరెడ్డి, మైసూరారెడ్డి బయన్న, గోపులాపురం వెంక ట్రామిరెడ్డి, వడ్డెమాను శివారెడ్డి, పోతు శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీఓ జగన్మోహన్ రెడ్డి, ఈవోపీఆర్డీ పంచాయితీ సెక్రెటరీ లక్ష్మీపతి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



# వెంకటేశ్వరునికి అందని నిత్య కైంకర్యాలు

## బిజెపి జిల్లాప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్



వేంపల్లె మేజర్ న్యూస్: దేవస్థానం అధికారుల నిర్లక్ష్యం కారణంగా వేంపల్లె పట్టణంలో వెలసిన శ్రీ లక్ష్మివెంకటేశ్వర స్వామి వారికి నిత్య కైంకర్యాలు అందడం లేదని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలిహరిప్రసాద్ పేర్కొ న్నారు. బుధవారం బిజెపి నాయకులతో కలిసి విలేకరులతో గాలి హరి ప్రసాద్ మాట్లాడారు. వేంపల్లెలో ఉన్న వృశభాచలేశ్వర స్వామి దేవస్థానానికి దాదాపు రూ. 100 కోట్లకు పైగా, విలువ చేసే ఆస్తులున్నాయని, ఏటా ఒక కోటీ రూపాయలు ఆదాయం వస్తున్నప్పటికీ అధికారుల పర్యవేక్షణ లోపంతో స్వామి వారికి సేవలు చేయకపోవడం దారుణమన్నారు. శ్రీమహవిష్ణువు యోగనిద్రకు ఉపక్రమించే సమయంలో హిందువులు నిర్వహించుకునే తొలి ఏకాదశి పండుగ అని అన్నారు. అయితే దేవస్థానానికి వచ్చే భక్తులకు, అధికారులు కనీస వసతులు కల్పించకపోవడం శోచనీయమన్నారు. దిట్టెం సరుకుల క్రింద ప్రభుత్వం నెలకు రూ.18 వేలు ఇస్తుందని, భక్తులకు మాత్రం ప్రసాదం కూడా అందివ్వడం లేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో స్వామి వారి పూజా కార్యక్రమంలో ఉండాల్సిన నాయీ బ్రాహ్మణులు లేరని కనీసం ఇప్పుడైనా వారిని నియమించి స్వామి వారి సేవల్లో ఉంచాలని కోరారు. ఏడాది నుండి స్వామి వారికి ప్రాకారోత్సవం ఎందుకు నిర్వహించలేదని అధికారులను ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో హిందువుల ఆలయాలన్న, ఆస్తులన్నా చిన్న చూపు ఉండేదని విమర్శించారు. దేవస్థాన అధికారులకు కేవలం తమకు రావాల్సిన జీతాలపై హిందువుల ఆలయాలు, ఆస్తులు, వచ్చే ఆదాయంపై ఉన్న శ్రద్ద స్వామి వారికి అందాల్సిన సేవలపై దృష్టి సారించక ోపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు జోక్యం చేసుకుని వెంకటేశ్వర స్వామి వారి నిత్య కైంకర్యాలమీద దృష్టి సారించా లన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు పి.సుస్మా, ప్రసాద్ రెడ్డి, దొంతు సుమన్, మహేష్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నాటిన మొక్కలకు ట్రీ గార్డ్స్ ఏర్పాటు చేయాలి

## - డాక్టర్ గొల్లపూడి తిరుపతిరావు విజ్ఞప్తి



మదనపల్లె, మేజర్ న్యూస్ : పట్టణంలో నాటిన మొక్కల పరిరక్షణకై మునిసిపల్ అధికారులు తక్షణమే చర్యలు చేపట్టడంతోపాటు ప్రతి మొక్కకు ట్రీ గార్డ్ ఏర్పాటు చేయాలని మదనపల్లె టౌన్ అపెక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గొల్లపూడి తిరుపతిరావు డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా బుధవారం అయన మాట్లాడుతూ మదనపల్లె శాసనసభ్యులు షాజహాన్ బాష చేపట్టిన చెట్ల పెంపకం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కల పరిరక్షణకై అధికారులు సంరక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ప్రస్తుతం మదనపల్లె శాసనసభ్యులు, పట్టణంలో గతంలో ఎన్నడూ లేని విధంగా 5వేల మొక్కలు నాటే మహా యజ్ఞాన్ని చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అయితే నాటిన ప్రతి మొక్కను సంరక్షించాల్సిన బాధ్యత మనపై ఉన్నదన్నారు. కావున ట్రీగార్డులు ఏర్పాటు చేసి, నాటిన మొక్క ఎదిగే వరకు రోజు నీరు పోసి, మొక్కలు ఎండిపోకుండా, పశువులు, గొర్రెలు తినకుండా సంరక్షణ బాధ్యతలు చేపట్టి పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని తిరుపతి రావు, కమిటీ సభ్యులు కోరారు.

# భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి



జమ్మలమడుగు మేజర్ న్యూస్ జమ్మలమడుగు: మండల పరిధిలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కన్యతీర్థం లో బుధవారం ఆషాడ మాస శుద్ధ తొలి ఏకాదశి పురస్కరించుకొని ఆలయ కమిటీ చైర్మన్ శివ నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆషాడ మాస నెలలో సూర్య భగవానుడు మిధున రాశి నుంచి కర్ణాటకంలోకి ప్రవేశిస్తాడు. ఉత్తరాయణం ముగిసి దక్షిణాయనం లోనికి ప్రారంభం కానున్న రోజున తొలి ఏకాదశిగా పిలుస్తారు. భక్తులు ఉపవాసం ఉండి రాత్రి జాగారం చేసి మరుసటి రోజున విష్ణుమూర్తికి పూజలు చేస్తే జన్మజన్మల పాపాలు తోలుకుతాయని వేద పండితులు చెబుతున్నారు. అమ్మవారి దర్శనానికి భక్తులు తరలివచ్చి పూజల్లో పాల్గొన్నారు. పొద్దుటూరుకు చెందిన అలి వేలమ్మ శిష్య బృందం ఆలయ ఆవరణంలో ఘనంగా చండీ హోమం నిర్వహించారు.

# స్వగ్రామం చేరిన చింతపర్తి వాసి శివ



కలికిరి, మేజర్ న్యూస్ : ఎడారి నరక కూపం నుండి పీలేరు నియోజక వర్గం, చింతపర్తి వాసి శివ ఎట్టకేలకు బయటపడి స్వదేశానికి చేరుకున్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ శివ భార్య, పిల్లల ఆవేదనను చూసి చలించి పోయి కువైట్ ఎంబసిని సంప్ర దించి శివను ఇండియాకు పంపే ఏర్పాట్లు చేశారు.భారత ప్రభుత్వం చొరవ తో బుధవారం శివ ఏపీకి చేరుకోగా టిడిపి ఎన్నారై విభాగం నాయకులు లోకేష్ కొణిదెల అతనిని వారి స్వగ్రామానికి చేర్చారు. ఈ సందర్భంగా లోకేష్ కొణిదెల మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవ తీసుకొని కువైట్ నుండి శివను సొంత ఊరికి చేర్చడంలో కీలక పాత్ర పోషించాడన్నారు.శివను వారి సొంత ఊరికి చేర్చడంలో తాను భాగస్వామి కావడం ఆనందంగా ఉందన్నారు. వారికి ఏ అవసరం వచ్చినా తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. శివ సొంత గ్రామానికి చేరుకోగా కుటుంబ సభ్యులు అక్కున చేర్చుకుని ఆనంద భాష్పాలు కురిపించగా, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. తమ ఊరి వాసిని క్షేమంగా తిరిగి రావడా నికి సహకరించిన కూటమి ప్రభుత్వం, మంత్రి నారా లోకేష్, ఎన్ఆర్ఐ లోకేష్ కొణిదెలలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో పెరవలి నవీన్, వంశీ శ్రీ నరసింహ, నిరంజన్ నాని గ్రామస్తులు పాల్గొన్నారు.

# నర్సరీ యాజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి




మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : అనుమతులేని నర్సరీలను రద్దు చేయడంతో పాటు నాసిరకం నారు అమ్ము తున్న నర్సరీ యజమాను లుపై కఠిన చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం అన్నమయ్య జిల్లా మదనపల్లి ప్రెస్ క్లబ్ నందు ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం,ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో నష్ట పోయిన కౌలు రైతులతో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పి.జమలయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోనే 20వేల నుంచి 30 వేల ఎకరాల్లో బొప్పాయి సాగు చేస్తున్నారని వీరంతా చిన్న, సన్నకారు కౌలు రైతులు ఉన్నారన్నారు. రైతుల అమాయకత్వాన్ని ఆసరాగ చేసుకుని నర్సరీ యజమానులు నాసిరకం నారుని అంటగట్టి కోట్ల రూపాయలు అర్జిస్తున్నారని, రైతుల మాత్రం పీకల్లోతు అప్పు ల్లో కూరుకుపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని గ్రామాల్లో బొప్పాయి సాగు జీవనా ధారమన్నారు. సాగు చేసే రైతుల్లో 99 శాతం కౌలు రైతులు వున్నారని ఎవరికీ కౌలు గుర్తింపు కార్డులు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేయలేదన్నారు.2024 - 2025 సంవత్సరానికైనా బొప్పాయి పంటకు బీమా పథకం వర్తింపజేసి చేయాలని కోరారు. ప్రభుత్వం నర్సరీలు ఏర్పాటు చేసి, ఉద్యానవన పంటలకు అవసరమైన నారుని రాష్ట్ర ప్రభుత్వమే సప్లై చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు పిఎల్ నరసింహులు, బొప్పాయి రైతుల సంఘం నాయకులు కె.రామకృష్ణ, కె.గంగిరెడ్డి, బి.అనిల్ కుమార్, య.గంగరాజు, బి.రామమూర్తి, డి.గురునాథ్, బి.నారాయణ, కె.రాఘవేంద్ర యాదవ్ పాల్గొన్నారు.

# మూలనపడ్డ ప్రాణవాయువు ప్లాంట్

మొదటిపేజీ తరువాయి






నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహ రించడం వల్ల కాంట్రాక్టర్ ఆక్సిజన్ పైపులైన్లు వేయ లేదని చెప్ప వచ్చును. ఇక ముఖ్యంగా ఆసుపత్రి సూపరిండెండెంట్ కొత్త ఆసు పత్రి భవనాలను స్వాధీనం చేసు కునేట ప్పుడు ఎస్టిమేట్‌లో ఇచ్చిన విధంగా అన్ని నిర్మాణాలు, అన్ని వసతులు ఉన్నాయో లేదో చూసుకుని భవనాలను స్వాధీనం చేసుకోవాలి. కానీ అదేమీ చూసుకోకుండా అరకోర సౌకర్యాలతో ఆసుపత్రి భవనా లను స్వాధీనం చేసుకోవడంతో రోగులు ఇబ్బంది పడుతున్నారు. అంతేకాకుండా వర్షాలు వస్తే భవనాల్లో నీరు కారుతున్నట్లు పలువురు రోగులు చెబుతున్నారు. ఇక ముఖ్యంగా ఆపరేషన్ థియేటర్ కొత్త భవనాల్లో ఏర్పాటు చేశారు కానీ వినియోగంలో లేదు. ఎందు కంటే ఆ థియేటర్ లో సౌకర్యాలు నిల్ అని చెప్ప వచ్చును. అదే విధంగా కొత్త భవనాల్లో ఏర్పాటు చేసిన సర్జికల్ వార్డులో డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేశారు. ఆపరేషన్ థియేటర్ నుంచి వచ్చిన రోగులను సర్జికల్ వార్డులో ట్రీట్మెంట్ చేసి అనంతరం జనరల్ వార్డుకు తరలి స్తారు. అలాంటి సర్జికల్ వార్డును తీసేసి డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేస్తే రోగుల పరిస్థితి ఏంటి అని పలువురు ప్రశ్నిస్తున్నారు.

**పార్కింగ్ లేక వైద్యులు, ప్రజలు ఇబ్బందులు...**

ప్రభుత్వ ఆసుపత్రిలో పార్కింగ్ లేక ఇటు డాక్టర్లు కానీ, అటు ప్రజలు కానీ చాలా ఇబ్బందులు పడుతున్నారు. కాంట్రాక్టర్ పార్కింగ్ కు స్థలం చదును చేసి వైద్యులకు ఒక వైపు పార్కింగ్, అనుపత్రికి వచ్చే వారికి మరొక వైపు పార్కింగ్ ఏర్పాటు చేయాల్సి ఉంది. కానీ కాంట్రాక్టర్ అవి ఏమి చేయకుండా గాలికి వదిలివేయడంతో పార్కింగ్ లేక ప్రజలు, డాక్టర్లు ఇబ్బందులు పడుతున్నారు. అంతే కాకుండా భయట ఆటోలకు ఆసుపత్రి ప్రాంగణం ఆటోస్టాండుగా మారింది. అంతే కాకుండా ఆసుపత్రి గేటు ముందుర టెంకాయల దుకాణాలు వెలిశాయి. ఈ విషయాలలో ఆసుపత్రి సూపరింటిండెంట్ పట్టించు కోకపోవ డంతో సర్వత్రా వివర్శలు వస్తున్నాయి.

**సుయాజ్ ట్రీట్మెంటు ప్లాంట్ ఎక్కడ (ఎస్ టి పి)...**

సుయాజ్ ట్రీట్మెంటు ప్లాంట్ ప్రతి ఆసుపత్రిలో తప్పకుండా ఏర్పాటు చేయాలి. ఎందుకంటే ఆసుపత్రి లోని వివిధ విభాగాల నుంచి వచ్చే వ్యర్థపు నీటిని ఈ సుయాజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్ లో శుభ్రం చేసి అనంతరం మున్సిపల్ డ్రైనేజి కాలువల్లోకి వదులుతారు. కానీ ఈ ఆసుపత్రిలో అలాంటి ప్లాంటే లేదు. దీని వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఈ విషయంలో కూడా ఆసుపత్రి సూపరింటిండెంట్ నిర్లక్ష్యంగా వ్యవహరించాడంటే ఆయన కాంట్రాక్టర్ తో లాలూచి పడి ఉంటారని పలువురు పెదవి విరుస్తున్నారు. అంతే కాకుండా మార్చురీ ఎదురుగా బయో మెడికల్ వేస్టేజ్ ను నిల్వ చేసేందుకు మూడు గదులను ఏర్పాటు చేశారు. ఆ గదులలో పొడి, తడి చెత్తలను వేర్వేరు చేసి అందులో ఉంచి అనంతరం డంపింగ్ యార్డులకు తరలిస్తారు. అందుకు ఏర్పాటు చేసిన గదులు నిరూపయోగంగా ఉన్నాయి. మొత్తం మీద గత ప్రభుత్వ వైసిపి నాయకులు అలసత్వం వల్ల రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో పాలన అస్తవ్యస్తంగా ఉందని చెప్పవచ్చును. ఇప్పటికైనా తెలుగు దేశం పార్టీ నాయకులు అయినా రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిపై దృష్టి సారించి రోగులకు మెరుగైన వైద్యం అందించాల్సి అవసరం ఎంతైనా ఉంది.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలను ఉపేక్షించం

మొదటిపేజీ తరువాయి

వ్యాప్తంగా సమస్యాత్మక ప్రాంతాలను గుర్తిస్తామన్నారు. ఫ్యాక్షనిజాన్ని కూడా వహించేది లేదని తేల్చి చెప్పారు. ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాల అమలుపై పోటీపడి ఆయా గ్రామాలను అభివృద్ధి చేసుకోనేందుకు తమ వంతు సహకరిస్తామన్నారు. ప్రజలు శాంతియుత జీవనం సాగించాలన్న దే తమ లక్ష్యం అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తా మన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. శాంతి భద్రతల పర్యవేక్షణలో ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని ఆయన కోరారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో వివిధ విభాగాలను పరిశీలించిన ఎస్.పి. వి.హర్షవర్ధన్ రాజు



కడప క్రైమ్ మేజర్‌న్యూస్: జిల్లా ఎస్.పి హర్షవర్ధన్ రాజు బుధవారం బాధ్యతలు చేపట్టిన అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలోని వివిధ విభాగాలను పరిశీలించి ఒక్కో విభాగం పనితీరు అడిగి తెలుసుకున్నారు. జిల్లా పోలీస్ కార్యాలయ పరిపాలన విభాగం, ఆర్మరీ వర్క్ షాప్, కమ్యూనికేషన్స్ విభాగం, కోర్ట్ మానిటరింగ్ సెల్, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో కార్యాలయం ను సందర్శించి పరిశీలించి పోలీస్ అధికారులను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్.పి (అడ్మిన్) లోసారి సుధాకర్, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అదనపు ఎస్.పి జి.వెంకటరాముడు, ఏ.ఆర్ అదనపు ఎస్.పి ఎస్.ఎస్.ఎస్.వి కృష్ణారావు, ఏ.ఆర్ డి.ఎస్.పి మురళీధర్, ఏ.ఓ జ్యోతి తదితరులు ఉన్నారు.

## శ్రీ ఆదినాథ్ శ్రీగురు మహావతార్ బాబా విగ్రహాన్ని ఆవిష్కరించిన కేంద్ర మంత్రి



మదనపల్లె మేజర్ న్యూస్: మదనపల్లె పట్టణంలోని సత్సంగ్ పౌండేషన్ ఆవరణలో బుధవారం సాయంత్రం ఐదు గంటలకు శ్రీ ఆదినాథ్ శ్రీ గురూ మహావతార్ బాబా విగ్రహాన్ని కేంద్ర మంత్రి నితిన్ గట్కారి, పౌండర్ పద్మశ్రీ అవార్డు గ్రహీత శ్రీ ముంతాజ్ అలీ చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాష, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి ప్రసాద్ రెడ్డి, జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, బీజేపీ నేతలు తిరుపతి భానుప్రకాష్, చల్లపల్లి నరసింహారెడ్డి, సాయి లోకేష్, ఎమ్మెల్యే తనయుడు జునైద్ అక్బర్, ఎల్లం పల్లె ప్రశాంత్, బండి ఆనంద్, షంషీర్ విదేశాల నుంచి వచ్చిన పలువురు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని రైతుకు తీవ్ర గాయాలు

మదనపల్లె క్రైమ్ మేజర్ న్యూస్ : గుర్తుతెలియని వాహనం ఢీకొని వృద్ధ రైతు తీవ్రంగా గాయపడ్డట్లు బి కొత్తకోట సిఐ సూర్యనారాయణ తెలిపారు. మండలంలోని గోళ్ళతోపు పంచాయతీ, కనికలతోపు కుమ్మరపల్లెకు చెందిన రైతు వెంకటరమణ (65) టీ–తాగేందుకు కనికలతోపుకు బుధవారం ఉదయం బైకులో వెళుతుండగా, మార్గమధ్యంలోని దర్గా వద్ద గుర్తుతెలియని వాహనం స్కూటర్ను ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ బాధితున్ని కుటుంబీకులు చికిత్స కోసం 108లో మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించగా, ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు మెరుగైన వైద్యం అందించి తిరుపతికి రిఫర్ చేశారు. కేసు దర్యాప్తులో ఉందని సీఐ సూర్యనారాయణ తెలిపారు.

## టిడిపి నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన సి.ఎం.సురేష్ నాయుడు



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: స్థానిక పట్టణం లోని శాస్రి నగర్ లో తెలుగుదేశం నూతన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహ కార్యదర్శి సీఎం సురేష్ నాయుడు, బుధవారం ఉదయం ఎక్సైజ్ ఆఫీస్ పక్క విధిలో ఇంద్ర లోకా అపార్ట్మెంట్ దగ్గర నూతన పార్టీ కార్యాలయం ప్రారంభించారు. ప్రతి రోజు కార్యకర్తలకు ప్రజలకు అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు.

## వైభవంగాతొలి ఏకాదశి పూజలు



రాజుపాళెం, మేజర్‌న్యూస్ : త్రేతా యుగం నాటి చరిత్ర కలిగిన వెల్లాల శ్రీ చెన్నకేశవ సంజీవరాయ స్వామి ఆలయంలో బుధవారం తొలి ఏకాదశి పూ జలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండే అభిషేకాలు పూజలు జరిగా యి ఎక్కువ సంఖ్యలో భక్తులు స్వామివార్లను దర్శించుకున్నారు అలాగే పార్వతి సమేత భీమిలింగేశ్వర స్వామి, లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాల్లో కూడా పూ జలు జరిగాయి జనమే జయ మహారాజు కాలం నాటి ఆలయాల్లో ఒకటైన అరకట వేములలోని రుక్మిణి సత్యభామసమేత శ్రీ వేణు గోపాలస్వామి టంగు టూరు గ్రామంలోని రుక్మిణి సత్యభామ సమేత శ్రీ మదన గోపాల స్వామి లక్ష్మీదేవి అమ్మవారు ఆంజనేయ స్వామికి ఘనంగా పాలాభిషేకం ప్రత్యేక పూజలు జరిగాయి గ్రామాల్లోని ఆలయాల్లో కూడా తొలి ఏకాదశి సందర్భంగా ఉదయం నుండే నిర్వహించిన పూజా కార్యక్రమంలో ప్రజలు పాల్గొన్నారు.

## రామాపురం క్షేత్రంలో వైభవంగా తొలి ఏకాదశి వేడుకలు

మొదటిపేజీ తరువాయి



తొలి ఏకాదశి పర్వదినం నాడు భువిలో ఉత్తర ద్వారం ఈ ఆలయంలో మాత్రమే తెరుస్తారు, నిత్య కల్యాణాలతో నిత్య మంగళ వాయిద్య సేవతో భూలోక వైకుంఠంగా విరాజిల్లుతున్న ఈ ఆలయంలో ప్రతి మాసంలో ఉత్తర ద్వార దర్శనం ఎర్పాటు చేస్తుంటారు, బుధవారం తొలి ఏకాదశి పండుగ కావడంతో ఈ ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు, ఆలయ ప్రధాన సేవకులు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ ఆద్వర్యంలో భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు, ఆలయ అర్చకులు జగదీష్ శర్మ ఆద్వర్యంలో ప్రత్యేక పూజలు హెూమాలు నిర్వహించారు..

**గరుడ వాహనం సేవ**

శ్రీ మహాలక్ష్మి సమేత మోక్షనారాయణ స్వామి వారిని ఆలయ మాడ వీధులలో గరుడ వాహనంపై సాయంత్రం గ్రామోత్సవం నిర్వహించారు, ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉత్తర ద్వార దర్శనం ఎర్పాటు చేశారు, ఈ సందర్భముగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ ఈ ఆలయంలో ఉత్తర ద్వారం నుంచి స్వామీ వారిని దర్శిస్తే సకల శుభాలు కలుగుతాయన్నారు..

# బీటి కళాశాల కీర్తిప్రతిష్టలను మరింత పెంచుతాం

## - ఎమ్మెల్యే షాజహాన్ బాషా స్పష్టం

## - కళాశాల ఉద్యోగుల సమస్యను సత్వరం పరిష్కరించిన మంత్రి నారా లోకేష్



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : శత సంవత్సరాల చరిత్ర కలిగిన బీటి కళాశాలలో గత మూడేళ్లగా సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యను అరగంటలో పరిష్కారం చేసిన ఘనత నారా లోకేష్ కే దక్కిందని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు.బుధవారం స్థానిక బెంగుళూరు బస్టాండులో టిడిపి కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశానికి జాతీయ గీతం అందించిన కళాశాల అని గుర్తు చేశారు. గతంలో డిగ్రీ చదవాలంటే కేవలం హైదరాబాద్,కాకినాడ,బెంగుళూరుల్లో మాత్రమే అవకా శం ఉండేదన్నారు. ఇటీవల కళాశాల సిబ్బంది మంత్రి నారా లోకేష్ నిర్వహి స్తున్న ప్రజా దర్బార్లో నేరుగా కలిసి సమస్యను విన్నవించడం జరిగిందని, దీంతో వెంటనే స్పందించిన మంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీకి చెప్పి అరగంటలో సమస్యను పరిష్కారం చేయడం అయన పరిణతికి, బాధ్యతకు నిదర్శనమని కొనియాడారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు రవీంద్ర నాద్ ఠాగూర్ శత జయంతి ఉత్సవాలకు అప్పటి ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా ఆహ్వానించి కళాశాల ఆస్తుల పరిరక్షణ కోసం 2.5 కోట్లతో ప్రహరీ గోడలు నిర్మించడం జరిగిందన్నారు.అలాగే కళాశాల అభివృద్ధికి 6.5 కోట్లు మంజూరు చేశారన్నారు.ఈ కళాశాలను అన్నివిధాల అభివృద్ధి చేయడంతోపాటు లక్షలాది మంది విద్యార్థులు భవిష్యత్తుకు ఉపయోగ పడేలా యూనివర్సిటీ స్థాయికి అభివృద్ధి చేయటం తమ బాధ్యత అని పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పాటైన నెల రోజుల్లోపే బీటీ కళాశాలను స్వాధీనం చేసుకోవడంతో పాటు కళాశాలను ఆస్తులను సిబ్బందిని అందరిని ప్రభుత్వం గుర్తించి జీవో విడుదల చేయడమైనదన్నారు. మిగిలిన 6 మంది సిబ్బంది విషయంలోనూ న్యాయం జరిగే విధంగా అండగా ఉంటామన్నారు. మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాటకొండ గుర్రప్ప నాయుడు మాట్లాడుతూ బీటీ కళాశాలలో గత మూడు సంవత్సరాలుగా జీతాలు రాక ఇబ్బంది పడ్డ సిబ్బంది ప్రజా దర్బార్ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ ను కలుసుకోగానే ఎమ్మెల్యేకి విషయం చెప్పి వివరాలు తెలుసుకొని వెంటనే వారికి జీతాలు అందేవిధంగా ప్రభుత్వంలో చేర్చుకుంటూ జీవో విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు నాదెళ్ల విద్యాసాగర్, నాదెళ్ల శివ,నాగూర్‌వలి, నవీన్ చౌదరి, రామకృష్ణ ఆచారి, జెసిబి మధుసూదన్ రెడ్డి, జెసిబి వేణు, అనంత రామచంద్ర, యర్రబల్లి వెంకట రమణ రెడ్డి, సహదేవ నాయుడు, ఇంతి యాజ్, డాన్స్ రెడ్డెప్ప,నక్కలదిన్నె శ్రీనివాసులు నాయక్,బాలమాలి శేఖర్,జీవి నాయుడు, సంఘం బ్రదర్స్, అన్వర్ బాషా, వేమయ్య, అంజితోపాటు బీటి కళాశాల సిబ్బంది నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాసేవే నేను నేర్చుకున్న విద్య

## ఎమ్మెల్యే అరవ శ్రీధర్



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ నా రాజకీయ గురువు ప్రముఖ పారిశ్రామిక వేత్త రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్క రూపనంద రెడ్డి ఆశీస్సులతో రైల్వే కోడూరు ఎమ్మెల్యేగా ఎన్నికై నియోజక వర్గ ప్రజాసేవకే అంకితమై పని చేస్తానని రైల్వేకోడూరు జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అన్నారు. బుధవారం రైల్వే కోడూరు టిడిపి కార్యాలయం నందు ప్రత్యేక విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజా సేవకై అంకితమై పనిచేస్తానని ముఖ్యంగా రైల్వే కోడూరు నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న పనులపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి తమ అధిష్టాన నాయకుడు ముక్క రూపనంద రెడ్డి ఆధ్వర్యంలో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ద్వారా నియోజకవర్గ అభివృద్ధినిధులకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. ముఖ్యంగా రానున్న వర్షా బావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఐదు మండలాల ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యులు అందుబాటులో ఉండాలని సీజనల్ వ్యాధుల పట్ల వైద్యులు సకాలంలో మందులను సూదులను అందుబాటులో ఉంచుకోవాలని వైద్యులకు సూచించారు. రైల్వే కోడూరు నియోజకవర్గం గత 15 సంవత్సరాలుగా కాలయాపన చేసిన వైసీపీ నాయకులు పూర్తి స్థాయిలో అభివృద్ధిని మరిచారని ఆయన అన్నారు. కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీకి చెందిన ముఖ్యులు పాల్గొన్నారు.

# పిండ మార్పిడి ద్వారా ఒంగోలు గిత్త జననం



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహిస్తున్న పిండ మార్పి డి విధానంలో అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు మండలం శెట్టిగుంట పశువైద్యశాలకు చెందిన జ్యోతికాలనీ గ్రామంలో కుళాయి లక్ష్మీదేవి అనే రైతుకు చెందిన జెర్సీ ఆవుకు పిండ మార్పిడి విధానం ద్వారా ఒంగోలు జాతి పిండాన్ని 2023 వ సంవత్సరం సెప్టెంబర్ నెల 29వ తేదీన ప్రవేశ పెట్టడం జరిగింది. ఈ పశువు యొక్క చూలునిర్ధారణ 2023వ సంవత్సరం డిసెంబర్ 27వ తేదీ జరిగింది. అత్యంత ఉత్తమ జన్యులక్షణాలు కలిగిన ఒంగోలు జాతి కోడెదూడ జూలై 16వ తేదీన రాత్రి జన్మించిందని వారు తెలిపారు. పిండ మార్పిడి విధానంలో ముఖ్య భూమిక పోషించిన రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ సీఈవో డాక్టర్ శ్రీనివాసరావు, గుంటూరు లామ్ ఫామ్ ముఖ్య శాస్త్రవేత్త డాక్టర్ ముత్తారావు, రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ అదనపు సీఈవో డాక్టర్ రజనీ కుమారి, ఒంగోలు జాతి పిండాన్ని ల్యాబ్‌లో తయారు చేసే విధానంలో పాత్ర పోషించిన డాక్టర్ శ్రీమన్నారాయణ, డాక్టర్ శ్రీకాంత్, కడప జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఈవో డాక్టర్ రమేష్, విఏఎస్ డాక్టర్ శివరామిరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటూ శెట్టిగుంట డాక్టర్ ప్రతాప్ మాట్లాడుతూ ఈ పిండ మార్పిడి విధానం ద్వారా అంతరించి పోయే దగ్గర్లో ఉండే పశువుల్ని కాపాడుకోవడానికి, అత్యంత ఉత్తమ జెన్యూ లక్షణాలు కలిగిన పశువులను త్వరితగతిన అభివృద్ధి చేయడానికి ఉపయోగపడుతుందని తెలిపారు.

# లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో భాగవత పఠనం



లింగాల మేజర్ న్యూస్ లింగాల మండలం ఎగవపల్లి శ్రీ లక్ష్మి నర సింహస్వామీ ఆలయములో బుదవారం మొదటి రోజు కొనసాగుతున్న భాగవత పఠనం పులివెందుల భక్త సమాజం నిర్వహణలో గ్రామస్థుల ఆధ్వర్యంలో ఈ నెల 23 వరకు భాగవత సప్తహ కార్యక్రమం జరగనున్నది. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల పండితులు పాల్గొన్నారు.

# జనసేన ఎమ్మెల్సీకి శుభాకాంక్షలు



జమ్మలమడుగు మేజర్ న్యూస్ జనసేన ఎమ్మెల్సీ హరిప్రసాద్ సేవలకు తగ్గ ఫలితం లభించిందని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు జమ్మల మడుగు జనసేన పార్టీ కో ఆర్డినేటర్ నల్లంశెట్టి నాగార్జున తెలిపారు. జనసేన పార్టీ మొదటి శాసనమండలి సభ్యులు హరి ప్రసాద్ ను జమ్మలమడుగు జనసేన పార్టీ కో ఆర్డినేటర్ నల్లంశెట్టి నాగార్జున బుధవారం మంగళగిరి పార్టీ ఆఫీసుల్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాగార్జున మాటా ్లడుతూ జనసేన పార్టీ తరుపున మొదటి ఎమ్మెల్సీగా హరిప్రసాద్ చరిత్రలో నిలబడిపోతారన్నారు. ఎమ్మెల్సీ కంటే ముందు పార్టీ మీడియా అధినేతగా, పవన్ కళ్యాణ్ కు రాజకీయ కార్యదర్శిగా ఉంటూ పార్టీ అభివృద్ధి కి ఎనలేని కృషి చేశారన్నారు. ఆయన సేవలను పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గుర్తించి పార్టీ తరుపున ఎమ్మెల్సీగా ఎంపిక చేసిన పవన్ కళ్యాణ్‌కు, పౌర సరఫరాల శాఖమంత్రి నాదెండ్ల మనోహర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్‌లో పార్టీ నుంచి మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు.

# భోజనశాల నిర్మాణానికి భూమిపూజ



కలసపాడు మేజర్ న్యూస్ : విద్యార్థుల సౌకర్యార్థం జడ్పీ హెచ్ హైస్కూల్ ఇ.రామాపురం నందు కర్ణాటక రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ రిటైర్డ్ సహా యసంచాలకులు డా.గొంగళ్ రెడ్డి కాశిరెడ్డి దాతృత్వంతో నిర్మించ తలపెట్టిన భోజనశాల కు బుధవారం భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. వృత్తిరీత్యా ఇతర రాష్ట్రాలలో స్థిరపడినప్పటికీ తాను పుట్టి పెరిగిన ప్రాంతంలో పేద, మధ్యతరగతి ప్రజల పిల్లలు విద్యాభివృద్ధికి తనవంతు సహకారం అందించాలనే సదుద్దేశ్యంతో సుమారు రూ.10లక్షల అంచనాతో భోజనశాల నిర్మాణం చేపట్టినట్లు దాత కాశిరెడ్డి తెలిపారు.రెండు నెలల్లో నిర్మాణం పూర్తిచేసి ఉపాధ్యాయదినోత్సవం రోజున భోజనశాలను ప్రారంభోత్సవం నిర్వహించదలచామన్నారు. ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.రమణా రెడ్డి మాట్లాడుతూ కన్న తల్లిదం డ్రులను కూడా కొంతమంది పట్టించుకోకుండా నడిరోడ్డుమీద పడవేసే ప్రస్తుత పరిస్థితులలో తను పుట్టిన ఊరి అభివృద్ధికి ఇంత గొప్ప తోడ్పాటు అందిస్తున్న దాత కాశిరెడ్డి ఔదార్యం వెలకట్టలేనిదన్నారు. ఇలాంటివారిని ఆదర్శంగా తీసుకుని నేటితరం నాయకులు, ప్రజాప్రతినిధులు సామాజిక అభివృద్ధిపరమైన కార్యక్రమాలకు చేయూత నందించాలన్నారు. భూమిపూజ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్.కమాల్, సర్పంచ్ వెంకటయ్య, పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ రసూల్, దాత బంధువులు పల్లెఉమా మహేశ్వరరెడ్డి, టీచర్ పల్లె రామక్రిష్ణారెడ్డి, గంగసాని వెంకటరెడ్డి, గొంగళ్రెడ్డి వెంకటరెడ్డి, రేనాటి బ్రహ్మానందరెడ్డి, ఉపాధ్యాయులు కె.శ్రీనివాసులు, బ్రహ్మారెడ్డి, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వీధిలైట్ల సమస్యను పరిష్కరించిన మున్సిపల్ అధికారులు

**వార్తకు స్పందన**



జమ్మలమడుగు రూరల్ మేజర్ న్యూస్: నాగలకట్టలో వీధిలైట్లు వెలగడం లేదని మంగళవారం సూర్య దినపత్రిక జిల్లా విభాగంలో ప్రచురితమవగా వెంటనే మున్సిపల్ అధికారులు చొరవ తీసుకొని వీధిలైట్ల సమస్యను పరిష్కరించారు. వీధిలైట్ల సమస్య పరిష్కరించినందుకు ప్రజలు మున్సిపల్ అధికారులకు, సూర్యా పేపర్ దినపత్రిక ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియ జేశారు.

# భక్తిశ్రద్ధలతో మొహరం వేడుకలు



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్ : ఓబులవారిపల్లి మండలం వైకోట గ్రామ పెద్దల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధల నిష్ఠలతో ఘనంగా పీర్ల పండుగ వేడుక నిర్వహించారు ఈ సందర్భంగా 9రోజులు పీర్ల కొట్టంలో ఉపవాస దీక్షలో పాటించి నాలుగు రోజులు పీర్లు వేడుక నిర్వహిస్తారు అని గ్రామ పెద్దలు తెలిపారు మొదటి రోజు పగల పేరు రెండవ రోజు భారామం సర్కిస్ మూడవ రోజు అగ్నిగుండం మొహరం నాలుగవ రోజు ఏటికి ఊరేగింపుగా పీర్లు తీసుకు వెళ్ళడం జరుగుతుందని ప్రత్యేకంగా హిందూ ముస్లింలు అంతా కలిసి వారి వారి పేర్లను తీసుకొచ్చి సలాం అందుకుని ప్రసాదాలు పంచు కుంటూ ఈ వేడుక మత సామ్రాష్యానికి ప్రత్యేకగా జరుపుకోవడం జరుగు తుందన్నారు. కార్యక్రమంలో వివిధ ప్రాంతాల్లో ఉన్న వారు కూడా స్వగ్రామా నికి చేరుకుని గ్రామంలోని కులమతాల పార్టీలకు అతీతంగా గ్రామస్తులంతా పాల్గొన్నారు.

# రాయలసీమలో వినాయకుల విగ్రహాల తయారీ కేంద్రంగా మదనపల్లె

## పిఓపి విగ్రహాలతో పర్యావరణానికే కాక మానవాలికి పోంచివున్న ముప్పు

## ఏటేటా పెరుగుతున్న జల కాలుష్యంతో జలచరాలకు ప్రాణ సంకటం - కనుమరుగవుతున్న మట్టి విగ్రహాలు

మదనపల్లె : రాయలసీమలో వినాయక విగ్రహాల తయారీకీ కేంద్రంగా మదనపల్లె మారింది. ఏటా కోట్ల రూపాయలు వ్యాపారం జరగడం విశేషం. అయితే మట్టితో కాకుండా పిఓపి రసాయనాలు కలిపి విగ్రహాలు తయారు చేయడం వల్ల మానవాళికే కాకుండా జీవరాశికి కూడా పెనుప్రమాదం పొంచి ఉంది. నిమజ్జనంతో ప్రతిఏటా జలకాలుష్యం పెరుగుతూ ఉంది. మదనపల్లె నుండి హైదరాబాద్, తిరుపతి, నెల్లూరు, విజయవాడ, బెంగుళూరు, చెన్నై లాంటి పట్టణాలకు ఇక్కడి నుంచి ఎగుమతి చేస్తున్నారు. ఇది అన్ని వ్యాపారాల కంటే కొంతలాభసాటిగా ఉండటంతో ప్రతి ఏడాది మదనపల్లె కేంద్రంగా తయారీ కేంద్రాలు వెలుస్తూనే ఉన్నాయి. తయారీదారులు ప్రతి ఏడాది ఘణనీయంగా పెరుగుతున్నారు. భారతదేశంలో అన్ని రాష్ట్రాలలో వినాయకున్ని ప్రత్యేక దేవుడిగా పూజించడం ఆనవాయితీగా వస్తూఉంది. అయితే ప్రాచీన కాలం నుండి మన పూర్వీకులు తెలిపిన మట్టి విగ్రాహల ఆదరించే స్థానంలో ఆదునిక పోకడలను జతచేసి ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పిఓపి) విగ్రాహల తయారీ కోరలు చాచింది. దీంతో ఈ విగ్రహాల వలన పర్యావరణానికి హని కల్గించడంతో పాటు మానవ, జల,జీవ చరాలకు ఏటేటా ముంపు పెరుగుతూ వస్తొందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నా ప్రభుత్వంగానీ, అధికారులుగానీ దీనిపై నిమ్మకునీరెత్తినట్లు ఉండటం జరుగుతుంది. దీనిపై ప్రజలకు, భక్తులకు అవగాహన లేక పోవడం, మానవ అబిరుచులకు అనుగుణంగా తక్కున ఖరీదు, తక్కువ సమయంలో అందమైన కోరిన సైజులో విగ్రహాల లభ్యం కావడంతో ఈ విగ్రహాల ప్రత్యేకత. దీనికి తోడు విగ్రహాల తాయరీ దారులకు ఈ విగ్రహాలు మంచి లాభాలు రావడంతో ఇది మరింత వికృత రూపం దాల్చుతోంది. ఆరోగ్యవరం, ఎస్‌బిఐ కాలనీ, నీరుగట్టువారిపల్లి, కదిరిరోడ్డు, బెంగుళూరు రోడ్డు, పుంగనూరు రోడ్డుతో పాటు పట్టణంలో పలు చోట్ల ఈ యేడాది సెప్టెంబర్ నెలలొ వచ్చె వినాయక చవితి పండుగకు ఇప్పటినుండే విగ్రహాల తయారీ కార్యక్రమాలు ఉపందుకోన్నాయి. పిఓపి విగ్రహాల తయారీ సులభంగా వుండటం,విబిన్న అకృతులను తయారు చేయడంలో పిఓపిని వాడటం వలన తక్కువ ఖర్చుతో త్వరిత గతిన తయారు చెసే వెసులు బాటుతో పాటు ఎంత పెద్ద సైజు విగ్రహాలలనైనా సునాయాసంగా తయారు చేసుకొనే వెసులుబాటు ఉంది. అంతేకాక వీటిని తరలించడానికి కూడా అనువుగా ఉండటం మరో కారణం. రెండు గంటలకు ఒక్క వినాయక విగ్రహాన్ని తయారు చేసి అమ్మకానికి సిద్దం చేస్తున్నారు. మన పూర్వికులు మనకు ఆందించిన అచార సాంప్రదాయాలు కాస్తా కాలగమనంలో కలిసిపోతూ తమ ప్రయత్నమే తమకు చేటుగా మార్చుకోంటు ఆందరిని ప్రమాదంలో పడేస్తున్నారు. ఈ పిఓపితొ తయారు చేసిన విగ్రాహలను నీటిలో



నిమర్జనం చేసినప్పుడు ఇది త్వరగా నీటిలో కరగదు. ఇవి కరగడానికి నెలల నుండి సంవత్సరాల సమయం పడుతుంది. ఆంతే కాకుండా ఈ పిఓపి విగ్రహాల తయారీకి ఉపయోగించిన ప్లాస్టర్ ఆఫ్ పారిస్ చెరువు ఆడుగు భాగానా పోరగా చేరుతోంది. ఈ పోర మట్టిలో కలవడాని కొన్ని యేళ్ళు పడుతుండటంతో వర్షపు నీరు భూమిలోకి ఇంకకుండా ఈ పోర అడ్డుగా నిలిచి భూగర్బ జలాలు అబివృద్ధి చెందకుండా అవరొదంగా మారుతోంది. తద్వారా తరచు వర్షాబావ పరిస్దితులో ఆతివృష్టి అనావృష్టి పరిస్దితులను ఎదుర్కొంటూ మనకు మనమే కష్టాలను కొనితెచ్చుకుంటున్న విషయాన్ని మరచిపోతున్నాం.

విఘ్నాలను తొలగించే వాడు వినాయకుడు. తోలిపూజను అందుకునే దేవుడిగా ప్రతి ఇంటిలో కోలువుదీరిన దైవం గణపతి. బాద్రపతి చవితి రోజు మట్టితో తయారు చేసిన విగ్రహాలను ప్రతిష్టించి వాటికి పసుపు, గందం రాసి, కుంకుమ పెట్టి పూజించడం దైవం విగ్రహంలో మమేకం అవుతాడని మాన పూర్వికులు మనకు నేర్పిన సంప్రదాయం.అలాగే వినాయకుడుకు పానకం, పడపప్పు, వుండాళ్ళును నైవేద్యంగా సమర్పిస్తాం.అంతే కాకుండా 21 రకాల అకులతో స్వామి వారిని కొలువుదీర్చి 3,5,7,9 లేదా 11రోజులపాటు నిష్టగా పూజిస్తే గణపతి దేవుడు భువినుండి దివికి దిగివస్తాడని భక్తుల ప్రగాడ విశ్వాసం. ఇందులో ఉత్తరేని, మామిడి, మాసపత్రి. గరికె, మురక, ఉమెత్తు, తులసి, మారెడు,రేగు, దవనం, గన్నేరు, దేవదారు, విష్ణుకాక, వావిలి, దానిమ్మ, జిల్లేడు, రావి, జమ్మి, జాజిమల్లి, మద్ది ఆకులతొ స్వామివారిని కోలిచి నిమర్జనం రోజున విగ్రహం తొ పాటు ఈ అకులను చెరువులో కలపడం జరుగుతంది. దీంతో అయుర్వేద గుణాలును కలిగిన ఈ పత్రాల కలగలిసిన నీటిలో ఔషద గుణాలు చేరి ఈ నీటిని తాగే వారికి రోగనిరోదక శక్తి పెంచడం కొసమే మన పూర్వికులు ఈ సాంప్రదాయాన్ని తీసుకొచ్చారు. అలాగే జల చరాలైన చేపలు, తాబేళ్లు ఆరోగ్యంగా పెరగడానికి దొహద పడుతాయి. సహజ సిద్దంగా ప్రకృతితో మన పెద్దలు మమేకమై ఆ ఔషద గుణాలతో అందరికి ఆరోగ్యాన్ని పంచే ఉద్దేశ్యంతో ఈ విదానం కొనసాగుతోంది. మన పూర్వీకులందించిన విదానంలో నేడు నాగరికత పేరుతో పిఓపి విగ్రహాల తయారీతో పర్యావరణ హంతకులుగా మారుతున్నామనడంలో అతిశయోక్తి లేదు. ఈ విగ్రహాలు చేస్తున్న కాలుష్యంతో ప్రతి యేటా వేలాది మంది అస్వస్దతకు గురై ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. అంతేకాకుండా నాగరికత ముసుగులో అనారికంగా చేస్తున్న చర్యలతో రసాయనాలను కలిపిన రంగుల వినియోగంతో చెరువుల్లోని నీటి కాలుష్యం జరిగి అందులోని చేపలు, తాబేళ్ళు మృత్యువాత పడుతున్నాయి.ఈ నీటిని తాగే వారికి వర్మ సంబంద రోగాలతో పాటు శ్వాసకొస సమస్యలు, హృదయసంబంద వ్యాదులు, కిడ్నీ జబ్బులతో పాటు క్యాన్సర్ మహమ్మారిని ఎదుర్కొంటున్నట్లు పరీక్షల్లో వెల్లడైన వాస్తవం. మట్టి విగ్రహాలైతే తయారీలో కష్టమెక్కువ, రవాణాలో పగుళ్ళు వచ్చి విరిగిపోయే ప్రమాదం వుంటుందని ధర కూడ ఎక్కువగా వుటుందని తయారీ దారులు వాపొతున్నారు. దీని వలనే పిఒపి విగ్రహాల తయారీని ఎంచుకొవడం జరుగుతోందని పేర్కొంటున్నారు. మట్టి విగ్రహాలైతే నిమర్జనం చేసిన గంటల వ్యవదిలోనే నీటిలో కరిగిపోతాయి. దీని వలన పర్యావరణానికి గాని, మానవాలికి గాని ఎలాంటి హని జరగదు. ఈ విషయాన్ని భక్తితో ముక్తి కోసం పండుగను జరుపుకునే ప్రతి ఒక్కరు గుర్తించి మట్టి విగ్రహాలనే ఎంచుకొని పూజించి స్వామి కృపకు పాత్రులు కావాలి. నిమర్జనం చేసిన పిఓపి విగ్రహలు త్వరగా నీటిలో కరగక పోవడం వపన చెరువుల్లో వ్యర్దాలు పెరిగిపోయి మిగిలిన విగ్రహాల నిమర్జనం చేయడానికి వీలు లేని పరిస్దితుల్లో వాటిని జెసిబిలతో తోలగించి ముక్కలు చేసి కంపొస్టు యార్డులకు తరలిస్తుంటే దేవుడు కరుణిస్తాడా, ఇలాంటి ఘోరమైన పాపపు పనులతో నిజమైన భక్తుల మనోభావాలు దెబ్బతినడంతో పాటు వారి మనస్సులు ఎంతగానో గాయపడతాయో అందరూ గుర్తెరగాల్సి వుంది. ఇకనైనా మన పూర్వీకులు తెలిపిన మట్టి విగ్రహాలనే పూజిస్తు, పిఓపి విగ్రహాల కోనుగోలును బహిష్కరించి నిజమైన వినాయకచవితి ఉత్సవాలను జరుపుకొని ప్రకృతిలో మమేకమవుదాం.

## కార్యకర్తలకు అండగా ఉంటా

### రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు జగన్మోహన్ రాజు



రాజంపేట, మేజర్‌న్యూస్: కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. బుధవారం తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజుని ఒంటిమిట్ట మండలానికి చెందిన నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం ప్రాంతానికి చెందిన గ్రామ మాజీ ఉప సర్పంచ్ భోగా శంకరయ్య ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పని విషయాలపై చర్చించారు. ఈసందర్భంగా జగన్మోహన్ రాజు మాటాడుతూ నాయకులకు కార్యకర్తలకు అన్ని విధాలా అండగా ఉంటానని, తెలుగుదేశం పార్టీ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని వారికి బాసటగా నిలవాలని తనని కలిసిన నాయకులకు ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో కొత్త మాధవరం ఉపసర్పంచ్ భోగ శంక రయ్య, వార్డు మెంబర్ సోమనారాయణ, గుంటా ప్రసాద్,ఆలూరు నందకిషోర్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నందలూరులో బాలుర బిసి గురుకుల పాఠశాలను నిర్మించండి

### టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్



నందలూరు మేజర్‌న్యూస్: నందలూరు మండలంలో బీసీ బాలుర గురుకుల పాఠశాలను నిర్మించాలని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ను కోరారు బుధవారం తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో బీసీ శాఖ మంత్రి సవిత కు వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గంలో అధిక సంఖ్యలో బీసీ విద్యార్థులు ఉన్నారని వారికి అనుగుణంగా నందలూరు మండలంలో బీసీ గురుకుల పాఠశాలను నిర్మించాలని కోరానన్నారు నందలూరు లో అన్ని వసతులు ప్రభుత్వ స్థలము మంచి వాతావరణం స్వచ్ఛమైన నీరు అన్నిటికీ అణువుగా ఉంటుందని మంత్రి దృష్టికి తీసుకోవడం జరిగింది అన్నారు మంత్రి సానుకూలంగా సానుకూలంగా స్పందించారు.

## నూతన ఎస్పీ హర్షవర్ధన్ రాజును సన్మానించిన సయ్యద్ సలావుద్దీన్



కడప ఏడురోడ్లు, మేజర్‌న్యూస్: కడప జిల్లా నూతన ఎస్పీగా హర్షవర్ధన్ రాజు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం సంఘ సేవకులు సయ్యద్ సలాఉద్దీన్ మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలువ కప్పి పూల బొకేతో ఘనంగా సత్కరిం చారు సందర్భంగా సలావుద్దీన్ మాట్లాడుతూ కడప నగరం జనాభా వేగంగా పెరిగి పోవడం వల్ల ట్రాఫిక్ ఇబ్బంది ఏర్పడుతుందన్నారు.యువత మితి మీరిన వేగంతో టూ వీలర్స్ నడపడం తో ఇతర వాహనదా రులు,పాదచా రులు ఇబ్బంది పడుతున్నా రని వాపోయారు ఆటోలకు ఆటో స్టాండ్ లు ఏర్పాటు చేసి ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ కు ఇబ్బంది కల్పింకుండా చూడాలన్నా రు.ఎక్కువగా మైనర్ బాలబాలికలు వాహనాలతో రోడ్లపైకి.రావ డం,వాహనం నడుపుతూ త్రిబుల్ డ్రైవింగ్,ఫోన్ లో మాట్లాడుతు వాహనం నడపడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు.అలాగే రాత్రి పోలీస్ గస్తీ లేదు.సర్కిళ్ల వద్ద ట్రాఫిక్ పోలీసులు నియంత్రణ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలోసర్దార్,హఫీజ్,షాబుద్దిన్, జావిద్ తదితరులు పాల్గొన్నారు

# స్కూటర్ ఢీకొని వృద్ధుడు దుర్మరణం



మదనపల్లె క్రైమ్ మేజర్‌న్యూస్: స్కూటర్ ఢీకొని ఓ వృద్ధుడు దుర్మరణం పాలైన విషాదకర సంఘటన మంగళవారం రాత్రి మదనపల్లె మండలంలో జరిగింది. తాలూకా సీఐ శేఖర్, ఎస్సై రవికుమార్ కథనం మేరకు.. మండలంలోని కొత్తపల్లి పంచాయతీ, సందిరెడ్డిపల్లెకు చెందిన వృద్ధ రైతు పాశం నారాయణ (80) భోంచేసి ఇంటి ముందుకు వచ్చి నిలబడ్డాడు. అదే సమయంలో మాలేపాడు గ్రామం, దొనబైలుకు వెళుతున్న ఓ స్కూటరిస్టు వేగంగా వచ్చి వృద్ధున్ని ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ బాధితులను చికిత్స కోసం స్థానిక జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్యం అందించే లోపే నారాయణ మృతి చెందాడు. స్కూరిస్టు చికిత్స పొందుతున్నాడు. కాగా మృతుడు నారాయణకు భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఘటన సమాచారం అందుకున్న తాలూకా ఎస్సై రవికుమార్ సిబ్బందితో జిల్లా ఆస్పత్రికి చేరుకుని, మృతదేహాన్ని పరిశీలించి పంచనామా అనంతరం, మార్చురీకి చేర్చి కేసు నమోదు అనంతరం దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# విష జ్వరాలు ప్రభలకుండా చర్యలు తీసుకోవాలి

**- దోమల నియంత్రణ, పారిశుధ్యంపై దృష్టి పెట్టండి**

**- ఆప్ జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా**



వేంపల్లె మేజర్‌న్యూస్: ప్రస్తుతం వర్షాలు కురవడంతో విష జ్వరాలు ప్రభలకుండా పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా కోరారు. బుధవారం ఆ పార్టీ నేతలతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఇటీవల కురిసిన వర్షాలకు లోతట్టు ప్రాంతాల్లో బురద నీరుతో పాటు మురికి కాలువల నీరు వల్ల విపరీతమైన దోమలు వృద్ధి చెందుతున్నాయని తెలిపారు. దీంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారన్నారు. సంబంధిత అధికారులు దోమల నియంత్రణ, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి చర్యలు చేపట్టాలన్నారు. అలాగే సంబంధిత అధికారులు పారిశుధ్యంపై క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించి, తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆప్ సహాయ కన్వీనర్ దాదాపీర్, పీరుబాషా, ఖదీర్ తదితర నేతలు పాల్గొన్నారు.

# చిన్న కుటుంబ సభ్యులను ఓదార్చిన ఎమ్మెల్యే శ్రీధర్,టిడిపి వరలక్ష్మమ్మ



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: మండలం మంగంపేట పంచాయతీ బలిజపల్లి గ్రామ వాస్తవ్యులైన గునిపాటి లక్ష్మీకాంత్ ( చిన్న) గారు అకస్మాత్తుగా మరణించక వారి పార్థవదేహానికి పూలమాలవేసి వారికి ఘన నివాళి అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ కోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి ఈ కార్యక్రమంలో కల్లా చలపతి గునుపాటి రాయుడు చంద్రశేఖర్ గునిపాటి వేణు కేశవులు కల్లా సాయి కుప్పాలమని బత్తిన వేణుగోపాల్ రెడ్డి సుమంత్ తదితరులు పాల్గొన్నారు

# దళితులపై దాడులు అరికట్టాలి



కడప ఎర్రముక్కపల్లె మేజర్ న్యూస్: కారంచేడు లాంటి సంఘటనలు ఎక్కడ పునరావృతం కాకుండా ప్రభుత్వాలు దళితులకు రక్షణ కల్పించాలని, దళిత గిరిజన హక్కుల పోరాట సంఘం (డిజిహెచ్‌పిఎస్) జిల్లా గౌరవ అధ్యక్షు లు మడగలం ప్రసాద్ కోరారు 39 ఏళ్ల కారంచేడు ఘటన చీకటి రోజును స్మరించుకుంటూ, బుధవారం ఆర్టిసి బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్ వద్ద కారంచేడు దళిత అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మనుషులందరూ సమానం అంటూ అందరికీ సమానత్వం సమాన హక్కులు, కలిగి ఉండే విధంగా భారత రాజ్యాంగం రూపొందిం చినప్పటికీ, డబ్బు పలుకుబడి కలిగిన వారు కుల అహంకారంతో దళితులను మనుషులుగా చూడకుండా విచక్షణా రహితంగా దాడులు, హత్యలు, అత్యాచారాలు చేయడాన్ని ఆయన ఖండించారు. ఇందులో విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా తొలి ఏకాదశి పూజలు



రాజంపేట, మేజర్‌న్యూస్ : పట్టణ పరిధిలోని మన్నూరులో గల శ్రీ గోదామహాలక్ష్మి సమేత ఐరావత ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం తొలి ఏకాదశి పూజలు ఘనంగా జరిగాయి. ముందుగా స్వామి వారికి అభిషేకాలు నిర్వహించి, చక్కగా అలంకరించారు. అనంతరం ఆలయ అర్చకులు పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మన్నూరు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తొలి ఏకాదశి శుభాకాంక్షలు తెలిపిన వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి



వేముల, మేజర్‌న్యూస్: వేముల మండల ప్రజలకు బుదవారం తొలి ఏకాదశి పర్వదిన సందర్భంగా వేముల మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు చల్లా గంగాదేవి వెంకట నారాయణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ మాట్లాడుతూ ఏడాది పొడవునా ప్రజల జీవితాల్లో ఆనందాలు నింపే పండుగలకు తొలి ఏకాదశి ఆది పండుగ అని అన్నారు. తొలి ఏకాదశితో పండుగలే కాదు, వానలు కురిసి వ్యవసాయ పనులు కూడా ఊపందుకోవాలని ఆకాంక్షించారు, వేముల మండల ప్రాంత ప్రజలకు శుభాలను, ఆయురారోగ్యాలను అందించాలని ఈ సందర్భంగా వారు ప్రార్థించారు, రుతుపవనాల ఆగమనం వేళ, వర్షాలు బాగా కురిసి, పంటలు బాగా పండాలని, అందరూ ఆరోగ్యంగా ఉండాలని దేవతలకు ప్రత్యేక పూజలు, చతుర్మాస దీక్షలు చేసే భక్తుల ఆకాంక్షలు ఫలించాలని కోరుకుంటూ,వేముల మండల ప్రజలందరికి,అలాగే సర్పంచ్ లకు,ఎంపీటీసీ లకు,అధికారులకు ఎంపీపీ కార్యాలయ సిబ్బంది కి తొలి ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేశారు.

# అంగరంగ వైభవంగా మొహరం వేడుకలు



రాజుపాళెం, మేజర్‌న్యూస్: మొహరం పండుగ సందర్భంగా టంగుటూరు గ్రామంలో బుధవారం పీర్ల చావిడి నుండి బాబా ఫక్రుద్దీన్ స్వామి పీరును గ్రామంలో అంగరంగ వైభవంగా ఊరేగింపు నిర్వహించారు హిందూ ముస్లింలు ఐకమత్యంగా ఈ ఊరేగింపు కార్యక్రమంలో పాలు పంచుకున్నారు తప్పెట్లు, మేళతాళాల మధ్య ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఈ కార్యక్రమంలో పాలు పంచుకున్నారు ముందుగా బాబా ఫక్రుద్దీన్ స్వామి పీరుకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఊరేగింపు నిర్వహించారు. ఈ ఉత్సవంలో చిన్న పెద్దా అనేతేడా లేకుండా ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు అలాగే అర్కటవేముల గ్రామంలో ఓల్ కొండన్న స్వామి పీరును ఎంతో భక్తిశ్రద్ధలతో ఊరేగింపు నిర్వహించారు.

# హిందూ, ముస్లిం సోదరులకు మొహరం శుభాకాంక్షలు

**టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ముస్తాక్ హుసేన్**



రాయచోటి, మేజర్ న్యూస్: త్యాగానికి, అనిర్వచనీయ సహనానికి మొహరం ప్రతీకగా నిలుస్తుందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ముస్తాక్ హుసేన్ తెలిపారు. ముహమ్మద్ ప్రవక్త మనవడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ బలిదానాన్ని సంస్మరణగా మొహర్రం జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. తరతరాలుగా రాష్ట్రంలో హిందూ ముస్లింలు కలిసి పీర్ల ఊరేగింపు నిర్వహిస్తారని గుర్తు చేసుకున్నారు. కులమతాలకు అతీతంగా ప్రజల మధ్య సఖ్యతకు, ఐక్యతకు వారధిగా మొహరం నిలుస్తుందని అయన అభిప్రాయపడ్డారు. ఇక ఆషాఢంలో వచ్చే ఏకాదశిని అన్నమయ్య జిల్లా ప్రజలందరూ ఏడాదిలో వచ్చే పండుగలకు ఇదే మొదటి పండుగగా జరుపు కుంటారని ముస్తాక్ హుసేన్ తెలిపారు. తొలి ఏకాదశి రాష్ట్ర ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు, సకల శుభాలు కలిగించాలని ప్రార్థించారు. ఏకాదశి పండుగను ప్రతి ఇంటా ఆనందంగా జరుపుకోవాలని అయన తెలిపారు.

# కూటమి కార్యకర్తల సంక్షేమానికి కృషి చేయాలి



లక్కిరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం ఏర్పాటు కావడానికి కృషిచేసిన తెలుగుదేశం, జనసేన ,బిజెపి కార్యకర్తలకు కూటమి ప్రభుత్వం అండగా నిలిచి వారి సంక్షేమానికి కృషి చేయాలని తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండల జనసేన అధ్యక్షుడు నిమ్మనపల్లి పవన్ కుమార్, ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అన్నమయ్య జిల్లా మీడియా ఇన్చార్జ్ కె వెంకటేశ్వర్లు, తెలుగుదేశం పార్టీ ప్రచార కార్యదర్శి యనమల విశ్వనాథ్, తెదేపా నాయకులు సైనాతం శివయ్య పాల్గొన్నారు.

# రసూల్ పల్లెలో వర్షం పడితే చిత్తడే

## ప్రధాన రోడ్లలో నీటి గుంతలు

## పట్టించుకోని అధికారులు

చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ : గత ఐదేళ్ల కాలంగా ఎలాంటి అభివృద్ధి లేకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో సమస్యలు ఎక్కడ చూసినా తిష్ట వేసినాయి. ప్రధానంగా రోడ్లు డ్రైనేజీలు లేకపోవడంతో కొద్దిపాటి వర్షం వచ్చిన రోడ్లపై వర్షం నీరు కుంటలను తలపించే విధంగా దర్శనమిస్తున్నాయి. దీంతో గ్రామాల్లోని ప్రజలు బయటికి వెళ్లాలన్నప్రజల అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. వివరాల్లోకి వెళితే, మండల పరిధిలోని రసూల్ పల్లె గ్రామంలో ఎక్కడ చూసినా వర్షపు నీటి గుంటలు దర్శనమిస్తున్నాయి. కేవలం ప్రధాన రోడ్లలోననే వర్షపు నీటి గుంతలు ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పిల్లలను పాఠశాలకు తీసుకెళ్లాలన్నా, వృద్ధులు బయటికి వెళ్లాలన్నా, పాదాచార్యులు నడుచుకుంటూ వెళ్లాలన్న ఇబ్బందులు పడక తప్పడం లేదు. నీటి గుంటలో మట్టిని వేసి చదును చేద్దామని ఆలోచన అధికారులు కానీ ప్రజా ప్రతినిధులకు కానీ పట్టడం లేదు. వర్షాకాలం కావడంతో తేలికపాటి వర్షాలు పడిన వర్షపు నీరు కుంటాలని తలపిస్తుంది. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో రోడ్లపై కాలువలపై బ్లీచింగ్ చల్లుతున్నారే తప్ప చిన్న చిన్న పనులు చేద్దామని ఆలోచన కూడా అధికారులకు లేదు. ఇప్పటికైనా మండల, జిల్లా అధికారులు పశువుల పల్లె గ్రామాన్ని పరిశీలించి నీటి కుంటలను పూడ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# సమిష్టి కృషితో హత్యరాల ఆలయాన్ని అభివృద్ధి చేసుకుందాం

**పరమ శివునికి చమర్తి ప్రత్యేక పూజలు,,**
**ఆలయ పరిసర అపరిశుభ్రతను ఉపేక్షించే ప్రసక్తే లేదు**
**పూర్ణకుంభ స్వాగతం పలికిన ఆలయ అర్చకులు**



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్ : సమిష్టి కృషితో హత్యరాల ఆలయాన్ని అభివృద్ధి చేసుకుందామని, ఆలయ చరిత్రను పవిత్రతను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రాజంపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తెలిపారు. బుధవారం రాజంపేట మండలం హత్యరాల గ్రామం నందు పర్యటిస్తూ తొలి ఏకాదశి సందర్భంగా శ్రీ కామాక్షి త్రేతేశ్వర స్వామి వారి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వేద పండితుల ఆశీర్వచనం,ఆలయ విశిష్టత వారికి వివరిస్తూ అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అంతకుముందు స్వామివారి దర్శనార్థం విచ్చేసిన చమర్తి జగన్ మోహన్ రాజు కి ఆలయ మాజీ చైర్మన్ పూల నరసింహులు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి పూల నర్సింహులు ఆధ్వర్యంలో చమర్తి జగన్మోహన్ రాజుని ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్లు పూల నరసింహులు, శంకర్ రాజు,పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు,రాజంపేట మండల పార్టీ ఉపాధ్యక్షులు ఆర్ సతీష్ కుమార్ రాజు,సీనియర్ నాయకులు జీ.వి సుబ్బరాజు,శేషారెడ్డి,టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్,తెలుగు యువత పార్లమెంట్ సోషల్ మీడియా కో- ఆర్డినేటర్ సూర్యనారాయణ రాజు,ఆలయ మాజీ డైరెక్టర్లు కడప రాంప్రసాద్,తాళ్లపాక సుబ్బరాయుడు,యువ నాయకులు పూల బాలాజీ, చిన్న బాబు, తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ డిపో ఆవరణ నందు సిజెటి రాముడు సంతాప సభ



జమ్మలమడుగు రూరల్ మెజర్‌న్యూస్: జమ్మలమడుగు డిపో కండక్టర్ సిజెటి రాముడు గారి ఆకస్మిక మరణాన్ని చింతిస్తూ జమ్మలమడుగు డిపో ఉద్యోగస్తులు కీర్తిశేషులు సిజేటి రాముడు చిత్రపటానికి పూలమాలలు వేసి సిజేటి రాముని ఆత్మకు శాంతి కలగాలని డిపో ఆవరణం నందు రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాప సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంతాప సభకు అసిస్టెంట్ డిపో మేనేజర్ పెద్దిరాజు ఎన్ ఎన్ యు ఏ రీజినల్ కార్యదర్శి పి సుధాకర్ ముఖ్య అతిథులుగా హాజరుకాగ ఎన్ ఎం యు ఏ ఉద్యోగస్తులు భారీగా తరలివచ్చి కీర్తిశేషులు సిజేటి రాముడు తో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

# తొమ్మిదవ సారి తిరుమలకు పాదయాత్ర

**250 మంది కాలినడకన తిరుమలకు**



కమలాపురం మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని పెద్దచెప్పలి పంచాయతీ పరిధిలోని పలు గ్రామాల నుంచి తొమ్మిదో సారి తిరుమలకు పాదయాత్రగా వెళ్లారు, ప్రతి సంవత్సరం ఏకాదశికి తిరుమల పాదయాత్రగా వెళ్లి శ్రీ వెంకటేశ్వర దర్శించుకొని వస్తుంటారు అందులో భాగంగా మంగళవారం ఉదయం దాదాపు 250 మంది వెంకటేశ్వర స్వామి భక్తులు స్వామి వారి మాల ధరించారు వారందరూ తిరుమలకు పాదయాత్రగా వెళ్లారు, వీరందరూ అన్నమయ్య కాలిబాట ద్వారా ఆదివారానికి తిరుమల చేరుకుంటామని తెలిపారు, ఆదివారం స్వామివారి దర్శనం చేసుకుని తిరుగు ప్రయాణం వస్తామని తెలిపారు, పాదయాత్రకు బయలుదేరి వారందరికీ దాతలు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు..

# పలు స్టేషన్లను తనిఖీ చేసిన ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు



కడప క్రైం, మేజర్‌న్యూస్ : కడప వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ను పరిశీలించి పోలీసుల యొక్క పనితీరును సమీక్షించి, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు ఆదేశించారు. అనంతరం కమాం డ్ కంట్రోల్ సెంటర్‌లో వీడియో హాల్‌ను పరిశీలించారు. కమాండ్ కంట్రోల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లుకు జిల్లా ఎస్.పి పలు సూచనలు చేశారు. అలాగే సిబ్బంది పని తీరును గురించి అడిగి తెలుసుకున్నారు. లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం, డయల్ 100, 112 కాల్స్, నగరంలో సి.సి కెమెరాల పనితీరుపై ఆరా తీశారు. కడప మహిళా పోలీస్ స్టేషన్ లోని ఫ్యామిలీ కౌన్సి లింగ్ రూమ్‌ను పరిశీలించి పలు సూచనలు చేశారు. స్టేషన్‌లో రికార్డులు పరిశీలించారు. సిబ్బంది యొక్క పనితీరును ఆరా తీసి బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. ఫిర్యాదుదారులతో గౌరవంగా మాట్లాడి, వారి యొక్క సమస్యను అడిగి తెలుసుకోవాలి. అత్యధిక ప్రాధాన్యతతో త్వరితగతిన పరిష్కరించాలన్నారు. 24 గంటలూ అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని ఆదేశించారు. కడప టూ టౌన్ పోలీస్ స్టేషన్ ను పరిశీలించి విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలని, విస్తృతంగా చేయాలని ఆదేశించారు. బహిరంగ ప్రదేశాల్లో అల్లరిగా తిరిగేవారిపై కేసులు నమోదు చేసి వారికి కౌన్సిలింగ్ ఇవ్వాలని ఆదేశించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా కట్టడి చేయాలన్నారు. చోరీల నివారణకు రాత్రి పూట గస్తీ ముమ్మరం చేయాలని ఆదేశించారు. గంజాయి, సంఘ విద్రోహ శక్తుల కార్యకలాపాలపై గట్టి నిఘా పెట్టాలన్నారు. జిల్లా ఎస్పీ వెంట మహిళా పోలీస్ స్టేషన్ డి.ఎస్.పి రమాకాంత్, కడప వన్ టౌన్ సి.ఐ భాస్కర్ రెడ్డి, కమాండ్ అండ్ కంట్రోల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, టూ టౌన్ సి.ఐ ఇబ్రహీం, సిబ్బంది ఉన్నారు.



# మురికి నీటి గుంటగా మారిన మాండవ్య నది

**డెంగ్యూ మలేరియా బారిన పడకుండా రాయచోటి ప్రజలను రక్షించండి**
**ప్రజా సంఘాలు , భారత న్యాయవాదుల సంఘం డిమాండ్**



రాయచోటి, మేజర్‌న్యూస్: మురికి నీటి గుంటగా మారిన మాండవ్య నదిని శుభ్రపరచి డెంగ్యూ మలేరియా నుండి రాయచోటి ప్రజలను కాపాడాలని ప్రజా సంఘాల ఐక్యవేదిక భారత న్యాయవాదుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మురికి నీటితో నిండిపోయి దోమల ఉత్పత్తి కేంద్రంగా మారిపోయిన మాండవ్య నదిని ప్రజాసంఘాల నాయకులు న్యాయవాదులు సందర్శించి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈశ్వర్ మాట్లాడుతూ మాండవ్య నది పరిశుభ్రత పైన మురికినీటి కాలువల పైన గత ప్రభుత్వం దృష్టి పెట్టకుండా నిర్లక్ష్యం చేయడం వలన మురికి నీరు అంతా మాండవ్య నదిలోనికి వదిలి వేయడం వలన అది మురికి నీటి గుంటగా మారిపోయి దోమల ఉత్పత్తి కేంద్రంగా మారిపోయిందన్నారు. కొత్తగా వచ్చిన ప్రభుత్వమైన దీనిపై శ్రద్ధ వహించి రాయచోటి పట్టణ పడమర వైపు నుండి చల్లంపల్లి వరకు సుమారు ఐదు కిలోమీటర్ల పొడవున ఉన్న మురికి నీటి గుంటలను కంప చెట్లను తొలగించి నదికి ఇరువైపులా ఉన్న మురికి నీటి కాలువలకు మరమ్మతులు చేపట్టి మురికి నీటిని రాయచోటికి దూరంగా వదిలేయాలని ఆయన డిమాండ్ చేశారు. పౌర హక్కుల సంఘం న్యాయవాది రెడ్డయ్య మాట్లాడుతూ గతంలో నదికి ఇరువైపులా పెద్ద కాలువలు ఏర్పాటు చేసినప్పటికీ గత ప్రభుత్వం మరమ్మత్తులు చేయకపోవడం వల్ల కాలువలు పూడిపోయాయని దీనితో నీరు అంతా మాండవ్య నదిలోనికి వెళ్లి నది అంతా మురికి నీటి చెరువుల్లాగా తయారైంది అన్నారు. నదికి ఇరువైపులా ఉన్న కాలువలను తక్షణం మరమ్మతులు చేపట్టి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు .ఎమ్మార్పీఎస్ జాతీయ నాయ కులు రామాంజనేయులు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం గురిం చి శుభ్రత గురించి ఏమాత్రం పట్టించుకోకుండా పైపైన రంగులు వేయడానికి వారికి ఇష్టమైన నాయకుల విగ్రహాలు పెట్టుకోవడానికి కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతూ ప్రజల ఆరోగ్యాన్ని గాలికి వదిలేసారని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర కార్యదర్శి పల్లం తాతయ్య న్యాయవాదులు ధనుంజయ్ కుమార్ ఆనంద్ కుమార్ చిన్నయ్య రవిశంకర్ వడ్డెర విద్యావంతుల వేదిక రాష్ట్ర కన్వీనర్ చంద్రశేఖర్ జిల్లా కార్యదర్శి మారుతి శంకర్ రజక సంక్షేమ సంఘం అధ్యక్షులు రమేష్ బాబు శ్రీనివాసులు విద్యావంతుల వేదిక ఉపాధ్యక్షులు చెల్లారెడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.SURYAA.com

గత 17 సంవత్సరాల నుంచి దిగ్విజంగా నడుపబడుతన్న
సూర్య దినపత్రికకు విలేకరులు కావలెను

కడప జిల్లా - కలెక్టరేట్, ఎర్రముక్కపల్లి, రిమ్స్, దువ్వూరు, ప్రొద్దుటూరు రూరల్, వి.ఎన్.పల్లి, ముద్దనూరు, కొండాపురం, దువ్వూరు.

అన్నమయ్య జిల్లా : తంబళ్ళపల్లి, మొలకల చెరువు, గుర్రంకొండ, సంబేపల్లి, కలకడ.

సంప్రదించాల్సిన నెంబర్లు :
9177345622, 9491490468, 8897594213

# మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు అరికట్టాలి




రాజంపేట, మేజర్ న్యూస్ రాజంపేట పట్టణంలో పోస్ట్ ఆఫీస్ ఎదుట మహిళలపై జరుగుతున్న దారుల అరికట్టాలని బుధవారం నిరసన కార్య క్రమాలు చేయడం జరిగింది కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శి పి శ్రీని వాసులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలపై పెద్ద ఎత్తున దాడులు అనేక రూపాల్లో జరుగుతున్నప్పటికీ అత్యాచారాలు అరికట్ట డంలో పూర్తిగా విఫలమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. నంద్యాల ప్రాంతంలో చిన్న పిల్లలపై అత్యాచారం చేసి రిజర్వా యువుల్లో పడేస్తే అలాంటి వారి పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ప్రతిరోజు రాష్ట్రంలోనూ దేశంలోనూ ప్రతి గంటకు మహిళల పైన అత్యా చారం లైంగిక వేధింపులు మానభంగాలో జరుగుతున్న కూడా మహిళలకు ఉన్న చట్టాలను అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తి విఫ్లమైందన్నారు కాబట్టి దేశంలో మహిళలకు రక్షణ కావాలంటే బిజెపి ప్రభుత్వం నిరపిస్తా త్వాన్ని వ్యతిరేకంగా పోరాడి మహిళల హక్కులను మహిళలకు కావాల్సిన చట్టాలను అమ్ములు కావాలంటే పోరాటం తప్పదని మహిళా లోకానికి పిలుపు నివ్వడం జరిగింది. కార్య క్రమంలో సిపి ఎం జిల్లా కమిటీ సభ్యులు రవి కుమార్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహ నారాయణ జంగయ్య కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ పెంచలయ్య పాల్గొన్నారు.

# జాబ్ మేళాకు విశేష స్పందన



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ ఉచిత జాబు మేళాకు విశేష స్పందన లభించిందని శ్రీ సాయి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ముత్యాల పెంచలయ్య తెలిపారు. బుధవారం కళాశాల మ్యాజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో 24/ 7 ఏఐ అనే ఇంటర్నేషనల్ కంపెనీ ద్వారా జాబ్ మేళా నిర్వహించడం జరిగింది. ఈ జాబ్ మేళా నందు దాదాపు 70 మంది విద్యా ర్థులు పాల్గొనగా అందులో మొదటి మరియు రెండవ రౌండ్ పూర్తిచేసుకుని మూడో రౌండ్ కు 15 మంది విద్యార్థులు విద్యార్థులు ఎంపిక అయినట్లు ఆయన తెలిపారు. ఎంపిక అయిన ప్రతి విద్యార్థికి విద్యార్థులకు నియామక పత్రాలు కూడా అందజేయడం జరిగినట్లు తెలిపారు. మ్యూజిక్ బస్సు ఇండి యా ఫౌండేషన్ చిత్తూరు కడప జిల్లా ప్లేస్మెంట్ అధికారి వెంకట ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ శ్రీనివాసులు మ్యూజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్ నుంచి గురుసాయి, సుబ్రహ్మణ్యం, సాయి కృష్ణ, సాయి డిగ్రీ కళాశాల అధ్యాపకులు ఎస్ ఉపేంద్ర, కళాశాల ప్లేస్మెంట్ అధికారి అడపాల శివకుమార్ పాల్గొన్నారు.

# నిలువు దోపిడీ చేస్తున్న ఎయిర్టెల్, జియో, టెలికాం సర్వీసులు



జమ్మలమడుగు మేజర్ న్యూస్ జమ్మలమడుగు సీఐటీయూ కార్యదర్శి దాసరి విజయ్ స్థానిక ఎన్జీ హోమ్‌లో వారు మాట్లాడుతూ. ఎయిర్టెల్, జియో, టెలికాం కంపెనీలు. పేద మధ్యతరగతి ప్రజలను రీఛార్జ్‌ల సాకుతో నిలువు దోపిడీ చేస్తున్నాయని అన్నారు. వెంటనే ఈ జియో ఎయిర్టెల్ సెల్లు రీఛార్జ్‌ల కంపెనీలను రాష్ట్ర ప్రజలు స్థానిక ప్రజలు బాయ్కాట్ చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కంపెనీల యాజమాన్యాలు వారి విలాసవంతమైన జీవితాల కోసం పేద మధ్యతరగతి ప్రజలను నడ్డి విరుస్తున్నారని అన్నారు. ఈ రాష్ట్ర ప్రజల పైన. ఏమాత్రం గౌరవం ఉన్న ముఖ్యమంత్రి ఈ కంపెనీలు తీసుకొచ్చిన కొత్త రీఛార్జ్ పాలసీని రద్దు చేయాలని వారు కోరారు. దేశం కోసం ధర్మం కోసం అంటూ ఉపన్యాసాలు ఇస్తున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీ వెంటనే స్పందించి ప్రజలకు జరుగుతున్న ఆర్థిక భారాలను అరికట్టాలని అన్నారు. భారతదేశ ప్రజల గొంతుకైనా. భారతదేశ ప్రజల ఆస్తి అయిన టెలికాం సంస్థను అభివృద్ధి చేసి 4, 5జి, సేవలను వెంటనే దేశ రాష్ట్ర ప్రజలకు అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమస్య పైన. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు స్పందిం చకపోతే. వెంటనే ఈ రాష్ట్ర ప్రజలు జిల్లా ప్రజలు.నెట్వర్కుకు ఫోర్ట్ అయితే. బిఎస్ఎన్ఎల్ మన ప్రభుత్వ సమస్త కాబట్టి. రీఛార్జ్ చాలా తక్కువకు లభిస్తుంది ప్రజలంతా బిఎస్ఎన్ఎల్ కు మారాలని వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అబ్రహం, రవి, భాష. పాల్గొన్నారు

# మార్కెట్ కోసం ప్రజా సొమ్ము నిరుపయోగం




జమ్మలమడుగు మేజర్ న్యూస్ జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని సంజామల మోటు దగ్గర ఏర్పాటు చేసిన కూరగాయల మార్కెట్ నిర్మాణం దాదాపు రూ.6.50 లక్షలతో ఏర్పాటుచేసి ప్రజలకు నిరుపయోగంగా మారింది. కరోనా నేపథ్యంలో కూరగాయల మార్కెట్ను జమ్మలమడుగు పట్టణంలోని నలుమూలల విస్తరింప చేశారు. అందులో భాగంగా సంజామల మోటు లోని ప్రభుత్వ స్థలంలో ప్రజాధనంతో మున్సిపల్ అధికారులు నూతన మార్కెట్ ను నిర్మించారు. 07.04.2022 తేదీన మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చేతులు మీదుగా ప్రారంభించిన నాటునుండి మార్కెట్ నిర్వాహకులు వారికి కేటాయించిన ప్రాంతంలో కూరగాయలను విక్రయించడం లేదు. కానీ నూత నంగా నిర్మించిన మార్కెట్కు ఎదురుగా ప్రైవేటు స్థలాలలో, బండ్ల పైన ప్రధాన రోడ్డు పక్కన ట్రాఫిక్కు అంతరాయం కలిగిస్తూ కూరగాయలను విక్రయిస్తున్నారు. అందువలన ప్రజల సొమ్మును వెచ్చించి కట్టిన కూరగాయల మార్కెట్ నిరుపయోగకరంగా మారింది. నూతనంగా నిర్మించిన కూరగాయల మార్కెట్ వ్యర్థాలతో నిండి ఆవులకు, పందులకు నిలయంగా మారింది. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు మార్కెట్ నిర్వాహకులకు కేటాయించిన స్థలాలలో కూరగాయలను విక్రయించేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# మొహరం వేడుకలలో అరవ శ్రీధర్



పుల్లంపేట, మేజర్ న్యూస్‌బీ మొహరం పండుగ సందర్భంగా దలవాయి పల్లిలో జరిగిన ఉత్సవాలలో రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పాల్గొ న్నారు. స్థానిక టిడిపి నాయకుడు రాజారెడ్డి ఆహ్వానం మేరకు బుధవారం దలవాయి పల్లిలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి స్వాగతం పలుకుతూ ఘనంగా సత్కరించారు. అనంతరం అరవ శ్రీధర్ మాట్లాడుతూ మొహరం వేడుక లలో పాల్గొనడం ఆనందంగా ఉందని, మతసామ రస్యానికి ప్రత్యేకగా నిలిచే ఇలాంటి పండుగల వలన మానవ సంబంధాలు మెరుగు పడతాయని, ప్రతి గ్రామంలోనూ అందరూ కలిసికట్టుగా ఉంటే అభివృద్ధి సాధ్యమవు తుందని, మొహరం వేడుకలను ప్రతి ఒక్కరు సంతోషంగా శాంతియుతంగా ఆనందంగా జరుపుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బలిజసేన అధ్యక్షులు పీ. వెంకటసుబ్బయ్య, సురేందరరెడ్డి, సిద్ధారెడ్డి, చిన్నం శివయ్య, సిద్దిక్, నారాయణ నాయుడు, ముద్దా గంగిరెడ్డి, రంగారెడ్డి పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి రూ.25వేలు అందజేత



జమ్మలమడుగు మేజర్ న్యూస్ జమ్మలమడుగు పట్టణంలోని పతంగే రామన్నరావు శతాబ్ది ప్రభుత్వం ఉన్నత పాఠశాల నందు 2002–2003 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు తమ తోటి విద్యార్థి షేక్ మహబూబ్ బాషా తల్లి కొంతకాలంగా అనారోగ్యంతో వారి కుటుంబం ఇబ్బంది పడుతున్నారు. జమ్మలమడుగు పట్టణంలో 2002 – 2003 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థులు అందరూ కలిసి "మన పి.ఆర్. హైస్కూల్ సొసైటీ అనే ఫౌండేషన్ ఏర్పాటు చేసుకున్నారు. ఈ ఫౌండేషన్ ద్వారా తమ తోటి విద్యార్థులు ఏమైనా ఇబ్బందులు పడుతుంటే లేదా వారికి వివిధ కార్యక్రమాల్లో తోటి విద్యార్థులు అంతా కలిసి సహాయ సహకారాలు అందజేస్తూ అవసరమైన వారికి ఆర్థికంగా చేయూతనందిస్తూ పలు సేవా కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలు చేపడు తున్నారు. ఈ మేరకు తమతో కలిసి చదువుకొని ప్రస్తుతం ఇబ్బంది పడుతున్న తమ ప్రాణ మిత్రుడు మహబూబ్ బాషా కుటుంబానికి స్నేహితులంతా కలిసి దాదాపు రూ.25వేలు నగదు సమకూర్చి బుధవారం ఉదయం తమ మిత్రుడు మహబూబ్ భాష ఇంటికి వెళ్లి వారి తల్లికి అందజేశారు. ఈ సందర్భంగా మహ బూబ్ బాషా మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో బంధువులు, కుటుంబీకులు కూడా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారికి ఏమాత్రం సహాయం చేయడం లేదని, ఇలాంటి పరిస్థితుల్లో తనతో పాటుకలిసి చదువుకున్న తన ప్రాణ మిత్రులు తనకు కష్ట కాలంలో సహాయం చేసినందుకు ఎంతో కృతజ్ఞతలు తెలిపాడు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పఠాన్ ఖాజా షరీఫ్ ఖాన్, కోవెలకుంట్ల ఖాజా మొహిద్దీన్, మార్తల జయవర్ధన్ రెడ్డి, బేపారి మహమ్మద్ మజహర్ అలీ, పిట్టా రాముడు, సులాకే చక్రపాణి, రామకృష్ణ, రంజిత్ కుమార్, డక్కన్ నూర్ మహమ్మద్, శ్రీనివాసులు, షేక్ హుస్సేన్ పీరా, కుండా మురళి, గఫార్ తదితర మిత్రులు పాల్గొన్నారు.

# పుష్పగిరిలో జిల్లా జడ్జి శ్రీదేవి ప్రత్యేక పూజలు



వల్లూరు మేజర్ న్యూస్ దక్షిణ కాశిగా పేరుగాంచిన పుష్పగిరి పుణ్య క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కడప జిల్లా జడ్జి శ్రీదేవి, తొలి ఏకాదశి సందర్భంగా బుధవారం ఉదయం కుటుంబ సమేతంగా పుష్పగిరి పుణ్యక్షేత్రం లో ప్రత్యేక పూజలలో పాల్గొన్న కడప జిల్లా జడ్జి శ్రీదేవికి ఆలయ ప్రధాన అర్చకులు సుమంత్ దీక్షితులు ఆలయ సంప్రదాయం మేరకు స్వాగతం పలికారు, అనంతరం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామికి, వైద్య నాదేశ్వర స్వామికి, కామాక్షి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం జడ్జికి కుటుంబ సభ్యులందరికీ వేద పండితులు ఆశీర్వదించారు.

# ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలి

## ఎపిటిఎఫ్ రాష్టఉపాధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డి



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల కు మధ్యంతర బృతిని వెంటనే ప్రకటించాలని ఎపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ. శ్యాం సుందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఎపిటిఎఫ్ కార్యాలయంలో ముఖ్యకార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎపిటిఎఫ్ రాష్టఉపాధ్యక్షుడు శ్యామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ 12వ పిఆర్సీ అమలులో జాప్యం జరిగే అవకాశం ఉంది. వెంటనే మధ్యంతరబృతిని ప్రకటిచాలన్నారు. 11వ పిఆర్సీలో ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు తీవ్రంగా నష్ట పోయారన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పడి నెలరోజులైనా ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేయలేదన్నారు. 12వ పిఆర్సీని మెరుగైన ఫిట్‌మెంట్‌తో ప్రకటించాలన్నారు. 11వ పిఆర్సీ బకాయిలను, కరువుబత్యం బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. సరెండర్ లీవు బకాయిలను, ఎపిజి యల్ఐ బకాయిలను చెల్లించాలన్నారు.సిపియస్ విధానాన్ని రద్దుచేసి పాతపెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలన్నారు.జిపియస్ చట్టాన్ని రద్దుచేయా లన్నారు. ప్రాథమిక పాఠశాలలనుంచి 3,4,5 తరగతులను విభజించి ఉన్నతపాఠశాలలలో విలీనంచేయడంవల్ల ప్రాథమిక పాఠశాలలు నిర్వీర్యం అయ్యాయని దానికి కారణమైన జిఓ 117ను రద్దుచేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్లమాధ్యమంతో పాటు తెలుగుమాధ్యమంను కూడా సమాం తరంగా కొనసాగించాలన్నారు. ఉన్నత పాఠశాలలలో సిబిఎస్ ఇ,ఐబి ,టోఫెల్ సిలబస్ లను రద్దుచేయాలన్నారు. ఏకోపాధ్యాయ పాఠశాలలలు లేకుండా ప్రతి ప్రాథమిక పాఠశాలకు కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు వుండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఉన్నతపాఠశాలలో ప్రధానోపాధ్యాయుని, వ్యాయామో పాధ్యాయుని పోస్టులను మంజూరుచేయాలన్నారు. బోధనకు ఆటంకం కలిగించే అనవసర యాప్‌లను రద్దుచేసి ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితం చేయాలన్నారు. నెలవారీ పదోన్నతులను చేపట్టాలన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలపై ముఖ్యమంత్రి ఉద్యోగ సంఘాలతో చర్చించాలన్నారు. సమావేశంలో ఎపిటిఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీనివాసరెడ్డి, రాష్ట కౌన్సిలర్లు క్రిష్ణారెడ్డి, జిల్లాకార్యదర్శి మునివర్ధన్ కుమార్, ఈశ్వర్ రెడ్డి, పూర్వ రాష్టకార్యదర్శి జయరామిరెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయుడు ప్రసాదరావు పాల్గొన్నారు.

# కొవ్వొత్తులతో నిరసన



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు రామాజీ ఇమ్మానియేల్ ఆదేశాల మేరకు బుధవారం పాత బస్టాండ్ నందు ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి దళితులపైన జరుగుతున్న దాడులపై కొవ్వొత్తులతో నిరసన తెలిపిన రాష్ట్ర మాల మహానాడు రామాజీవర్గం ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాల మహానాడు గౌరవ అధ్యక్షులు మురళి ప్రసాద్ మాట్లాడుతూ దళితుల పైన జరుగుతున్న దాడులను ఖండించాలి. దళితులకి రక్షణ కల్పించాలని రాష్ట్ర మాలమహానాడు రామాజీవర్గం డిమాండ్ చేసింది. అని మాట్లాడారు. అనంతరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పూసల ఓబన్న మాట్లాడుతూ ఎస్సీ ఎస్సీ దాడులను ఖండించాలి. స్వేచ్ఛ సమానత్వం ఇవ్వా లని ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర మాల మహానాడు రాయల సీమ ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్, రాష్ట్ర సమన్వయకర్త యేసు రత్నం, జిల్లా అధ్యక్షులు ఉల్లి కిరణ్‌కుమార్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల ఓబులేసు, జిల్లా యువజన కార్యదర్శి సికె. కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి ఆకుమల్ల ప్రణయ్ కుమార్ పాల్గొన్నారు.

## రామచంద్రుని అవతారంలో సౌమ్య నాథుడు



నందలూరు మేజర్‌న్యూస్: నందలూరు శ్రీ సౌమ్యనాథ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా 5 వ రోజు బుధవారం హనుమంతు వాహనంపై ఆసీనులై శ్రీరామచంద్రుని అవతారంలో భక్తులకు కనువిందు కలిగించారు. ఈ గ్రామోత్సవం నందలూరు, పేట గడ్డ ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మీదుగా బస్టాండ్ కూడలి వరకు కొనసాగింది. ఉదయం ఉత్సవమూర్తులకు అభిషేకం ,ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పల్లకిలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ సౌమ్యనాథ స్వామి మాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. తొలి ఏకాదశి సందర్భంగా బుధవారం సౌమ్యనాథ స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది.

**బ్రహ్మోత్సవాలలో నేడు:**

బ్రహ్మోత్సవాలలో భాగంగా 6 వ రోజు ఉదయం శేషవాహనం, గ్రామోత్సవం, తిరుమంజనం, రాత్రి గరుడ వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు ఆలయ ఇన్స్పెక్టర్ దిలీప్ కుమార్ తెలిపారు.

## గత వైసీపీ పాలనలో జరిగిన అక్రమాలపై శ్వేతపత్రం

### శాసనసభ్యులు నంద్యాల వరదరాజులరెడ్డి




ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: గత వైసీపీ పాలనలో జరిగిన అక్రమాలపై టిడిపి ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేసిందని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి పేర్కొన్నారు. స్థానిక నెహ్రూ రోడ్డు లోని ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ పాలనలో పది వేల కోట్లు రూపాయలు దోచుకున్నారని ఆధారరాలతో సహా బయటపెడుతున్నామని వివరించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చట్టం రద్దు చేసినందుకు చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. ల్యాండ్ టైటిలింగ్ దుర్మార్గమైన చట్టమని, రైతులకు ఇది దుర్మార్గమైన సర్వే అన్నారు. ప్రజల భూములపై జగన్ సర్వే రాళ్లు,పేరు, పాసు పుస్తకాలపై జగన్ ఫోటోలు వేయడం సరైన చర్య కాదన్నారు. గుజరాత్ రాష్ట్రంలో భూమి అక్రమదారుడు కోర్టులో రుజువు చేసుకోవాలని, అలాంటి చట్టం ఏపీలో రావాలని ఆకాంక్షించారు. ప్రొద్దుటూరు లో మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ఆయన అన్న ఎక్కడ పడితే అక్కడ భూములను ఆక్రమించుకున్నారని, ఇసుక దందా అంతా ఇంతా లేదని విమర్శించారు. ఋషికొండలో కోట్లు ఖర్చు పెట్టి ప్యాలెస్ కట్టుకున్నారని దుయ్యబట్టారు. ఇసుక డంపు విధానం పెట్టారని, ప్రొద్దుటూరులో డంపు పెట్టాలని కలెక్టర్ ని అడుగుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు తలారీ పుల్లయ్య, ఎర్రన్న, మాజీ పట్టణాధ్యక్షులు ఘంటసాల వెంకటేశ్వర్లు, ఇ.వి. సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎరుకుల సంఘం ఆధ్వర్యంలో ఏకలవ్యుని జయంతి వేడుకలు



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : శ్రీ వెంకటేశ్వర ఎరుకల సంఘం ఆధ్వర్యంలో పులివెందుల పట్టణంలోని నగరిగుట్టలో బుధవారం అధ్యక్షుడు చెన్నకేశవులు, ఉపాధ్యక్షులు బాలయ సెక్రటరీ రామచంద్ర ల ఆధ్వర్యంలో ఏకలవ్యుని జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఏకలవిని చిత్రపటానికి పూలమాలవేసి నారికేళం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన జయంతి సందర్భంగా కేకును కట్ చేసి సంఘ నాయకులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏకలవ్యుని జయంతి వేడుకలు ఎరుకలకుల సంఘం ఆధ్వర్యంలో జరుపుకుంటున్నామని ఈ వేడుకలు పార్టీలకు అతీతమన్నారు.ఏకలవ్యుడు మహాభారతంలో గురుభక్తిని చాటే ఒక గొప్ప ఔన్నత్యం ఉన్న వ్యక్తి ఏకలవ్యుడు అన్నారు. ఏకలవ్యుడు నిషాధ తెగకు చెందినవాడు,తక్కువ కులానికి చెందిన వాడైనా, ద్రోణాచార్యుని గురుకులంలో విలువిద్యను అభ్యసించాలని కోరికను కలిగి ఉండేవాడు అన్నారు. ద్రోణుడు తిరస్కరించడంతో బంకమట్టితో అతని విగ్రహాన్ని ప్రతిష్ఠించుకుని స్వాధ్యయనం ప్రారంభించాడు. ఎంతో దీక్షతో విలువిద్యను అభ్యసించిన ఏకలవ్యుడు ద్రోణుడి ప్రియశిష్యుడు, మేటి విలుకాడైన అర్జునునితో సమానంగా నైపుణ్యాన్ని సాధించగలిగాడు అన్నారు. ఒక సారి విలువిద్య సాధనకు అర్జునుడు, దోణుడు ఇతరులు కలిసి అడవికి వేట కుక్కలను తీసుకువెళ్లారు. అందులోని ఒక కుక్క వేగంగా, ఏకలవ్యుడు ఉన్న ప్రదేశానికి వెళ్లింది అన్నారు. కొత్త వేషదారణతో ఏకలవ్యుడు కనిపంచే సరికి కుక్క గట్టిగా అరిచింది అన్నారు. కుక్కలు అరవడంతోనన్ను చూసి అరుస్తావా అనుకున్న ఏకలవ్యుడు కుక్క నోరు తెరచి మూయుటకు మధ్యగల సమయంలోనే దాని నోటిలోనికి 7 బాణాలు వదిలారు అన్నారు. ద్రోణాచారానికి బ్రొటనవేలు నరికి ఇచ్చిన గొప్ప గురుభక్తుడు ఏకలవ్యుడు అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మల్లికార్జున, మాజీ కౌన్సిలర్ చలపతి, మాజీ కౌన్సిలర్ వెంకటపతి, సాతుపాటి రాజేష్, ఈశ్వరయ్య, వెంకటేష్, పెంచలయ్య, నంద, నాగార్జున, పాండు, శివ, శీను, తదితర ఎరుకల సంఘ నాయకులు పాల్గొన్నారు.

## సాంప్రదాయ బద్ధంగా తొలి ఏకాదశి వేడుకలు

### భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు



పులివెందుల మేజర్‌న్యూస్ : తొలి ఏకాదశి పురస్కరించుకుని బుధవారం పులివెందుల పట్టణంలోని అన్ని దేవాలయాలలో సాంప్రదాయబద్ధంగా తొలి ఏకాదశి వేడుకలు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆలయాలకు వేకువజామునే భక్తులు చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు. వేంకటేశ్వర ఆలయంలో అర్చకులు స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అలాగే మిట్ట మల్లేశ్వర స్వామి దేవాలయంలో అర్చకులు సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించారు. ఈ సత్యనారాయణ స్వామి వ్రతంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి కాయా కర్పూరం సమర్పించి తీర్థప్రసాదాలు అందుకున్నారు.

## భట్టి విక్రమార్కను కలిసిన తులసిరెడ్డి



వేంపల్లె, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మీడియా ఛైర్మన్, సీనియర్ నేత డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి కలిశారు. బుధవారం హైదరాబాదులోని సెక్రటేరియట్‌లో తులసిరెడ్డి ఉప ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి, రెండు తెలుగు రాష్ట్రాల రాజకీయ పరిస్థితులపై చర్చించారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పునర్వైభవం వచ్చేలా కృషి చేస్తున్నట్లు తులసిరెడ్డి భట్టి విక్రమార్కకు వివరించారు. అంతేకాకుండా దేశ వ్యాప్తంగా ఇండియా కూటమి పుంజుకుంటుందని, ప్రజలు ఇండియా కూటమిని స్వాగతిస్తున్నారన్నారు. రానున్న కాలంలో ఇండియా కూటమి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బలోపేతం అవుతుందన్నారు. తులసిరెడ్డితో పాటు జిల్లా కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## తృతియ స్థానంలో ఆంధ్ర బాలురు జట్టు

### దుమ్ము లేపిన ఆంధ్ర బాలికల జట్టు



పులివెందుల మేజర్‌న్యూస్ : పులివెందులలో జరుగుతున్న జూనియర్ బాలురు ,బాలికల సౌత్ జోన్ నేషనల్ ఛాంపియన్షిప్ 24హాకీ విభాగంలో బుధవారం జరిగిన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక జట్లు తలపడగా ఆంధ్రప్రదేశ్ బాలికలు కర్ణాటక జట్టుపైఐదు గోల్స్ వేగా కర్ణాటక జట్టు సున్నాతో సెకండ్ ప్లేస్ లో నిలిచింది. థర్డ్ ప్లేస్ లో తమిళనాడు జట్టు నిలిచింది దీంతో ఆంధ్ర మహిళల జట్టుఘనవిజయాన్ని సాధించారు. దీంతో కర్ణాటక జుట్టును ఆంధ్ర జట్టు దుమ్ము రేపింది. దీంతో ఆంధ్ర జుట్టు మొదటి స్థానంలో నిలిచింది. అలాగే బాలురుల హాకీ కర్ణాటక నాలుగు గోల్స్ తో ఫస్ట్ ప్లేస్ లో నిలిచింది, తమిళనాడు సెకండ్ ప్లేస్, ఆంధ్ర బాలుర జట్టు థర్డ్ ప్లేస్ తో సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి ఈ మ్యాచ్లో విజేతలకు ఆంధ్రప్రదేశ్ ప్రెసిడెంట్ జానకి రాజు, సెక్రటరీ హర్షవర్ధన్, ట్రెజరర్ థామస్ పీటర్, వైస్ ప్రెసిడెంట్ సూర్య ప్రకాష్ లు విజేతలకు మేమెంటోలు విన్నర్స్ కు గోల్డ్ మెడల్, రన్నర్ సిల్వర్ మెడల్, థర్డ్ ప్లేస్ బ్రంజ్ మెడల్ లు బెస్ట్ ప్లేయర్ అవార్డు అంకితకు మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్ మేమెంటును కెప్టెన్ హారతికి మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, విశ్రాంతి వ్యాయామ ఉపాధ్యాయుడు కృష్ణమూర్తి నగదును అందజేశారు.ఈ మ్యాచ్లు చూసేందుకు పట్టణంలోని ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి ఆంధ్ర జట్టు బాలికలు వేస్తున్న గోల్స్ చూసి కేరింతలు కొడుతూ విజిల్స్ వేస్తూ వారిని మరింత ఉత్సాహపరిచారు. ఆంధ్ర మహిళల జట్టు గెలవగానే ప్రేక్షకులు బాణాసంచాలు పేలుస్తూ కేరింతల కొడుతూ వారిని మరింత ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బి సుధాకర్, రమేష్, రాజా, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## తొలి ఏకాదశి సందర్బంగా అగస్త్యేశ్వర స్వామి శాకంబరీ అలంకరణ

ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ : స్థానిక అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం తొలి ఏకాదశి సందర్భంగా రాజరాజేశ్వరీ దేవి అమ్మవారికి శాకంబరీ అలంకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాతః కాలం నుండే స్వామివారికి రుద్రాభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చనలు, విశేషంగా అమ్మవారికి శాకంబరీ (కూర కాయలతో) అలకారం నిర్వహించారు. సాంస్కృతిక పరంగా ఛాయాపతి పావని వారి బృందముచే గాన లహరి కార్యక్రమములు జరిగాయి. కావున వందలాది మంది భక్తాదులు వచ్చి దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో అండ్ సహాయ కమీషనర్ శంకర బాలాజీ, ఛైర్మన్ కొత్త మిద్దె రఘురామి రెడ్డి, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.